# మిసిమి

మాస పత్రిక

ఏప్రిల్ 1991 రు. 2/-



జిడ్డు కృష్ణమూర్తి

# వాచాలత్వం

Sometimes I jokingly say that had there been no Muslims in India, there are some elements who would have invented them just to oppose them. – Mr Atal Behari Vajpayee.

★

The present crisis has been created by self-seeking politicians, hungry as locusts for power and office, who put the good of the country nowhere on their list of priorities. – Mr. N.A. Palkhivala.

★

America is not the example you'd pick of a country that has supported democracy. It has supported all sorts of regimes, including Saddam Hussein when he fought Iran. There's no moral credibility in the U.S. position. – Mr Tony Benn.

★

If he (Mr Saddam Hussein) wins, he will emerge a hero, if he loses he will emerge a martyr. – Mr K. Natwar Singh.

★

Politics is for dividing people, art is for sharing. How many politicians do you know who can unite people? – Roland Joffe.

The vote "devta" has become the real god and all other gods are worshipped only in name. – Mr Dharma Vira.

★

We did not work for toppling this Government. – Mr Rajiv Gandhi.

★

Oil that smells Blood.

★

The English Press (in India) is a prisoner of Nehruvian concepts. – Mr L.K. Advani.

★

Even now, when we're driving down Whitehall towards Westminister, which is not very far away, all of a sudden my mind still thinks, we'll, turn into Downing Street, and then I realize we're not going to. – Mrs Thatcher.

★

All money is tainted. If you talk about getting money, you should know that you are not getting it from Nanak Tulsidas and Kabir. – Chandra Shekhar.

★

The Congress leader found Chandra Shekhar too successful. – The Financial Times, London.

★

Would I mourn if Saddam Hussein did not remain as head of his country? There will be no sorrow if he's not there. – President Bush

★

Rajiv Gandhi is a VIP–Very Ignorant Person. – Mr Devi Lal.

★

The mere existence of a political party or several political parties in a political system is no proof that the system is democratic. – Mr Robert Mugabe.

# మిసిమి

*"All that we are is the product of what we have thought,"*
*is "We are what we think."* – **Dammapada.**

సంపుటి 2 ఏప్రిల్ 1991 సంచిక 21

## జన్మదిన సంచిక

విషయసూచిక


జిడ్డు కృష్ణమూర్తి — డా. సంజీవదేవ్

గురజాడతో మధురవాణి
త్వమేవాహం —పురాణం సుబ్రహ్మణ్య శర్మ

సంపాదకునికి లేఖ – జస్టిస్ పి.ఎ. చౌదరి

అంతా మానసికమేనా? — అన్వేషి

శాంతిదేవి — డా. ఇన్నయ్య

హేతువాదం – మానవవాదం – రావిపూడి వెంకటాద్రి


వార్షిక చందా 40/-రూ.

Printed, Published and Edited by Shri ALAPATI RAVINDRANATH for and at Kala Jyothi Process Pvt. Ltd., 1-1-60/5, Iftekar Mansion Lane, R.T.C. X Roads, Musheerabad, Hyd-20.

**Editorial NEST**

B-15, Journalist Colony, Jubilee Hills, Hyderabad-500 034.

## BEGINNING OF THE END

"If we can create
such enormous
military firepower,
we also have the
capacity to create
peaceful solutions
to conflicts."

*TIME MAGZINE*

*We are well into the age of newspeak when truth, half-truth and falsehood can be as relative and interchangeable as Albert Einstein's mass and energy*

## THE TRUTH

"The first casualty when war comes is truth," said U.S. Senator Hiram Johnson in 1917. But that is too simple a metaphor for what is happening in the first war of the age of global information. Truth and eloborate lies, hard fact and hallucination, have become central motifs in the gulf. A war of words and images has taken up a life of its own, parallel to the one in the sand.

# జిడ్డు కృష్ణమూర్తి–ఒక రేఖాంకన

(నా స్వీయ ఆంగ్ల మూలం నుంచి)

– డా. సంజీవదేవ్

జ్ఞానం, స్వేచ్ఛ, కారుణ్యం, వీటి సజీవ జ్వాల జిడ్డు కృష్ణమూర్తి. అయితే, సామాన్య ప్రజాకోటికి ఆయన దూరం కాదు. మానవుడికి ఆయన అందని స్థితిలో ఉండడు, అందుతూనే ఉంటాడు. దుమ్ముకూ ధూళికీ, మంచుకూ పొగమంచుకూ సంబంధించిన వాడే ఆయన. అయినప్పటికీ ఆయన వాటిలో ఏదీ కాదు.

కృష్ణమూర్తి పూవు కాదు; ఆయన దాని పరిమళం.

1986 ఫిబ్రవరి 17వ తేదీన అమెరికాలో కాలిఫోర్నియాలోని ఓజై లోయలోని తన కుటీరంలో ఆయన తన అంతిమశ్వాస వదలేడు. అప్పటికి ఆయన వయస్సు 90 సంవత్సరాలు. ఆయన జీవించాడు కాంతితో, శాంతితో. జీవితంలోని చీకటి శక్తులతోను, ప్రాణస్పందనపు అభావంతోను బాధపడుతున్న ఎందరెందరి కంటి నీటినో ఆయన తుడవటం జరిగింది.

ఆయన హేతువాదేకాని భౌతిక హేతువాది కాక భావుక హేతువాది.

మన భూగోళంలోని విశ్వచైతన్యపు ఒక మహోన్నత, ఒక లలితతమ, ఒక గహనతమ అభివ్యక్తి కృష్ణమూర్తి.

ఆంధ్రలోని చిత్తూరు జిల్లా మదనపల్లిలో 1895లో ఆయన జన్మించాడు. తన తల్లిదండ్రులతోపాటు మద్రాసులో తన బాల్యాన్ని గడిపాడు. ఆ రోజుల్లో అడయారులోని థియసాఫికల్ వారు ఆయన్ను ఒక మహాపురుషుడుగాను, పతితోద్ధరణ చేయనున్న రాబోవు జగద్గురువుగాను గ్రహించారు.

ఆయన ముఖంలో వ్యక్తమయే ఆత్మ తేజం డా. అనీ బిసెంట్‌ను ఆకర్షించింది. ఆయనను, ఆయన తమ్ముడు నిత్యానందను తీసుకొని ఆమె వారిని పాశ్చాత్య దేశాలకు విద్యార్జన నిమిత్తమై పంపింది. తమ అమెరికా నివాసకాలంలో నిత్యానంద మరణించాడు. తన తమ్ముని మరణం కృష్ణమూర్తి మానస జీవితంలో గొప్ప మార్పు తెచ్చింది.

కృష్ణమూర్తి విద్యార్జన అంతగా ఉజ్వలమైంది కాదు బాల్యంలో. అయినప్పటికీ "At the feet of the Master" ("గురు చరణ సన్నిధి") అనే ఒక ప్రముఖమైన చిన్ని పుస్తకాన్ని తన పదిహేనవ యేటనే రచించాడు.

కృష్ణమూర్తి వ్యక్తిత్వం, లోనిదీ వెలుపలదీ కూడ, ఎంతో సుందరంగా ఉండి చూచిన వారందరినీ ముగ్ధులను చేస్తుం

దేది. చాలామందిలో తమ ముఖాలు తమ స్వీయ ఆలోచనలను, అనుభూతులను ప్రతిబింబించే అద్దంగా ఉండవు. కాని కృష్ణ మూర్తి విషయంలో అది భిన్నంగా ఉండేది. ఆయన ముఖం తన మానసానికి దర్పణం.

థియసాఫికల్ సొసైటీ అధ్యక్షురాలైన డా. అనీ బిసెంట్ ఆయనను జగద్గురు వుగా ప్రకటించింది. ఆ దినాల్లో ఒక నూతన సమాజం "Order of the Star in the East" అనేది రూపొందించ బడింది. దానికి కృష్ణమూర్తిని అధ్యక్షునిగా చేశారు.

ఎందరెందరో మేధావులు, ప్రత్యేకించి పాశ్చాత్య దేశాలవారు, ఆయనకు విశేష అభిమానులై ఆయనకు చాలాచాలా సంప దను ఇవ్వజూపేరు, కాని ఆయన వాటిని వేటినీ స్వీకరించ నిరాకరించి అనంత నీలా కాశంలో ఒక స్వచ్ఛంద విహంగంగా ఎగు రుతూ తిరగటానికి మాత్రమే ఇష్టపడి నాడు.

కవిపుంగవుడు బెర్నార్డుషాచేత హేళన చేయబడని గొప్ప వ్యక్తి ఎవరూ లేరు ప్రపం చంలో. కాని విచిత్రమేమంటే ఆయన కృష్ణ మూర్తిని ఎంతగానో అభిమానిస్తూ కృష్ణ మూర్తి మొగవాళ్లలోకల్లా మిక్కిలి అందగా డని అంటుండేవాడట!

నిదానంగా కృష్ణమూర్తి ఆలోచనా విధా నంలో ఒక మౌలిక పరివర్తన ప్రవేశించి ఆయనలో ఒక బలీయమైన భావ విప్లవాన్ని లేపింది.

ఆయన కాలిఫోర్నియాలో ఉంటున్న 1922లో తనలో ఒక జ్ఞానోదయాన్ని అను భూతి చెందాడు. దాన్ని గురించి ఆయన వ్రాసుకొన్నాడు, "నేను వెలుగును చూచాను.... లోకంలోని బాధనూ, శోకాన్నీ యావత్తూ పోగొట్టే ఆ కారు ణ్యాన్ని నేను స్పృశించాను; అది కేవలం నా నిమిత్తమైంది మాత్రమే కాదు, ప్రపంచం అంతటి నిమిత్తమైందీ."

క్రమేణ సంప్రదాయాల్లో, ఆచారాలూ రీతులూ రివాజుల్లో, మతాల్లో, మత గురు వుల్లో, దేవ స్థానాల్లో తనకుండే విశ్వాసాన్ని పోగొట్టుకోసాగాడు.

తన నవభావావళినంతనూ, డా. అనీ బిసెంట్ సహించ జాలదనే వాస్తవాన్ని తెలుసుకొని కూడా తాను తన నవ్యంగా కనుగొన్న మానస ధారను వెల్లడించడానికి సందేహించలేదు.

Order of Star in the East అనే సంస్థను రద్దుచేసి థియసాఫికల్ సొసైటీతో తనకున్న సంబంధాలన్నిటినీ త్రెంచి వేసు కొన్నాడు 1929లో. ఆయన ఈ విధంగా ప్రకటించాడు. "నేను అంటాను-సత్యం అనేది ఒక మార్గంలేని భూమి కనుక మీరె వరూ ఏ మార్గం ద్వారాను, ఏ మతం ద్వారాను, ఏ రీతి ద్వారాను దాన్ని సమీ పించ లేరు. మీరెవరినైనా అనుసరించిన ఘడియనుంచి సత్యం మీకు దూరమై పోతుంది. ప్రతి పంజరం నుంచి, ప్రతి భయంనుంచి, ప్రతి మతం నుంచి మానవు డిని విముక్తుని చేయాలని అభిలషిస్తాను. పూర్తిగా నిరాటంకంగా మానవుడిని స్వతం త్రుడిని చేయటం నా ఏకైక ఆకాంక్ష."

కృష్ణమూర్తి ఏనాడూ కూడ తన దంటూ ఒక నూతన తాత్విక మార్గాన్ని

స్థాపించలేదు. తాత్త్విక మార్గం లేకపోవ టమే ఒక గొప్ప తాత్త్విక మార్గం ఆయన దృష్టిలో. ఆయన దృష్టిలో తాత్త్విక సిద్ధాం తాలు రాద్ధాంతాలు మొదలైనవన్నీ కూడ మనిషిని తన స్వంత శరీరంలోనే, తన స్వంత మనస్సులోనే ఖైదీని చేస్తాయి. తెలిసి నదాని నుంచి, తెలియని దాని నుంచి విముక్తి, మానవ జీవన బంధనం నుంచి విముక్తికి దారితీస్తుంది. ఆయన దృష్టిలో ఏదైనా తాత్త్విక మార్గం ఉన్నదనుకొంటే ఆ తాత్త్విక మార్గమే జీవన తాత్త్విక మార్గం – అదొక జీవించే విధానం, ప్రేమించే విధానం, అజ్ఞాతాన్నుంచి జ్ఞాత స్పర్శను అనుభూతి చెందే విధానం!

సామాజిక స్వేచ్ఛకు ఆయన వ్యతిరేకం కాదు. అయినా, వైయక్తిక స్వేచ్ఛ ఆయ నకు అభిమానం. ఉత్తమమైన వైయక్తిక స్వేచ్ఛ ఉన్నపుడు సామాజిక స్వేచ్ఛ ఉంటుంది; వైయక్తిక స్వేచ్ఛ లేంది సామా జిక స్వేచ్ఛ ఉండదు.

కృష్ణమూర్తి హేతువాదే కాని జాతీయ వాది కాదు. (A rationalist rather than a nationalist). ఆయన ఒక విశ్వ అస్తిత్వం, విశాల మానవత్వం. ఆల్డస్ హక్సలే అంటాడు కృష్ణమూర్తిని గురించి ''నేను విన్న వాటి అన్నిటికంటే బ్రహ్మాం డమైనవి ఆయన మాటలు; అవి బుద్ధుని మాటలు వింటున్నట్లే అనిపిస్తుంది– ఆయ నది అటువంటి శక్తి, అటువంటి ఆంతరిక ప్రమాణం.''

కృష్ణమూర్తి జీవన్ముక్తుడు; ఇతర్లను కూడ జీవన్ముక్తులను చేయాలని ఆయన ఆరాటం. అదే విధంగా ఆయన క్రింది విధంగా మళ్లీ మళ్లీ చెప్పటానికి ఎప్పుడూ కూడ విసుగు చెందలేదు– ఎవరిని వారు విముక్తులను చేసుకోవలసిందే కాని ఇతర్ల చేత విముక్తులు కావించబడలేరు.

ప్రతి ప్రాణి కూడ నేడో, రేపో మర ణించి తీరుతుంది. కృష్ణమూర్తి కూడ ఒక ప్రాణి కనుక ఆయన కూడ మరణించాడు. ఆయన ఎవరికీ గురువు కాడు, మానవ కోటి కందరకూ ఆయన ప్రియమైన మిత్రుడు. తనను విముక్తపరచుకోటానికి ఆయన ఎన్నడూ ప్రయత్నించలేదు, కారణం ఆయన స్వయంగానే ఒక విముక్తి!

నేడు ప్రపంచం అంతటా కూడా కృష్ణ మూర్తి ఫౌండేషన్సు అనేవి వ్యాపించి ఉన్నాయి. మామూలుగా మనిషి శాశ్వత త్వానికీ, అనంతత్వానికీ ఎంతో ఇష్టం కలిగి ఉంటాడు. కృష్ణమూర్తి ఎన్నడూ ఈ రెంటికీ కట్టుబడి లేడు, కారణం ఆయన శాశ్వతత్వానికీ అనంతత్వానికీ కూడ అతీ తుడు! ★

''రసజ్ఞుడుగా జిడ్డు కృష్ణమూర్తి'' అనే వ్యాసం మే నెల సంచికలో ప్రచురించబడుతుంది.

– సంపాదకుడు

# మహాకవి గురజాడతో మధురవాణి త్వమేవాహం

## 'కన్యాశుల్కం'లో ముద్దులు

కొందరు కలలు అమ్మతారు, కొందరు ముద్దులు. అప్పారావు గారు కలల బేహారి కాదు. ఆయన ముద్దుల్ని అమ్మతారు. కన్యాశుల్కం నాటకంలో ఆయన మధురవాణిచేత ఎవరెవరికి ఎన్ని ముద్దులిప్పించారో తలుచుకుంటే జలసీ పుదుతుంది. మొత్తంమీద రామప్పపంతులు ఎక్కువ ముద్దుల్ని కొల్లగొట్టాడు మధురం నుంచి. శిష్యుడు, ముద్దెట్టుకుంటే ఎంగిలవుతుందన్న సాకుతో ముద్దెట్టుకోనంటే చెబుతానంటాడు మధురంతో. మీనాక్షిపట్ల అప్పారావు పంతులుగారికి దయహెచ్చు. రామప్ప పంతులిచేత మీనాక్షికి రెండు ముద్దులు, ఓ కౌగిలింత యిప్పించారు. మధురవాణిచేత కొండుభొట్లుకి కూడా ఓ ముద్దు యిప్పించారు. వాడు వీధిలో గంతులేస్తాడు కూడాను. ముద్దెట్టుకోవడం చెడిపోవడం క్రింద లెక్క. అంటే సానిది యిచ్చేముద్దు అటువంటిదే అన్న అవాలిజీతో మధురవాణి 'చెడనివారిని చెడగొట్ట వద్దన్నది మాతల్లి' అని యిచ్చే ముద్దుని వద్దని వారిస్తుంది. మధురవాణి ముద్దువిలువ సౌజన్యారావుకేం తెలుస్తుంది? ముద్దుల రహస్యం అప్పారావుగారికి తెలిసినంతగా మరే రచయితకు తెలీదని మధురవాణి సాక్షిగా చెప్పగలను.

– పురాణం సుబ్రహ్మణ్యశర్మ

కన్యాశుల్కంలో ముద్దులకేం కొదవ. మొదటి ముద్దు కౌగిలింత రామప్పపంతులుకి దక్కాయి. గిరీశం రామప్పపంతులు నెత్తి చరిచి లంఘించి పెరటివైపు పరిగెత్తిపోగా రామప్పపంతులు 'యేమీటీబేహద్బీ? కనిస్టేబులిక్కుబురంపించు' అంటాడు. అప్పుడు మధురవాణి రామప్పంతుల్ని శాంతింపచేయడానికి 'యెందుకు పట్లీకున అల్లరీ అవమా

నమున్నా' అంటూ కౌగలించుకుని ముద్దెట్టుకుని తల చేత్తో రాస్తుంది. పైగా అంతకుముందే రెండొందలు పుచ్చుకుంది రామప్పంతుల్నుంచి. ఈ ముద్దు కౌగిలింత ఖరీదు రామప్పంతులికి రెండొందలు. పూటకూళ్ళమ్మ చీపురుకట్ట సరసానికి విరుగుడే ముద్దు. నాటకంలో మధురవాణి చూపించిన మొదటి ముద్దు యిదే.

రెండవముద్దు కూడా రామప్పంతులుకే- అయితే ఈసారి రామప్పంతులు మధురవాణి చేతులు అడ్డంపెట్టుకుని ముఖము ఓరచేసుకుని 'వేళాపాళా లేదా' అంటూవుండగా రామప్పంతులు బలత్కారంగా ముద్దుపెట్టుకుంటాడు. 'సత్తావుందనా మోటుతనం' అంటుంది. తృతీయాంకం ఓకటవస్థలం రామప్పంతులు యింట్లో సావిట్లో గదిలో. అదే అంకంలో మరోదృశ్యంలో కరటకశాస్త్రి శిష్యుడ్ని ఆడవేషంలో తెచ్చి రామప్పంతుల్ని లుబ్ధావధాన్లు సంబంధం గురించి అడుగుతాడు. ఆ సందర్భంలో శిష్యుడ్ని ఉద్దేశించి 'యేం నంగనాచివే! తరువాత పెళ్ళి చేసుకుంటాను. అందాకా ముద్దియ్యి' అని మధురవాణి ఆడవేషంలో వున్న శిష్యుడ్ని ముద్దెట్టుకుని పైగా 'నాలాంటివాళ్లకి నూరుమందికి నేర్పి చెడగొట్టగలదు, యవరీ శిష్యుడు?' ఈ 'కన్నెపిల్లనోరు కొంచెం చుట్టవాసన కొడుతూంది' అని గుట్టురట్టు చేస్తుంది. పంతులు లేని సమయం చూసుకొని వచ్చాను రక్షించమంటాడు కరటకుడు. మధురవాణి కరటకశాస్త్రిని సమయోచితంగా హెచ్చరిస్తుంది. ''సరేగాని నాటకంలో యంతహాస్యమైనా చెల్లుతుంది. జీవితంలోకి హాస్యంతెస్తే యేమి మూడుతుందో ఆలోచించారా?'' అంటుంది. శిష్యుడు యీ సీనులోనే మధురవాణి నవ్వు పట్టుబడాలని చూస్తున్నాను అంటాడు. ఆమె నవ్వు మధురాతి మధురం కాబోలు. స్థానం నరసింహారావుగారు మధురవాణి వేషంలో విరగబడి నవ్వితే జనం సమ్మోహనాస్త్రం వేసినట్లు పరవశులయి వుండేవారట. మధురవాణి నవ్వుని నటి సావిత్రి ట్రయిచేసింది. ముద్దులు కౌగిలింతల తరువాత మధురవాణి నవ్వేకదా పట్టుబడాలిసినది.

చతుర్థాంకం 7వ స్థలం యింటిసావిడిలో రామప్పంతులు పెళ్ళి తప్పించడానికి ఒక తంత్రంపన్నాను అంటాడు. అయితే మధురంమాట చెల్లించారే? అంటే చెల్లించకరామప్ప యే చెరువు నీళ్ళు తాగుతాడు? అంటాడు మధురవాణితో. అప్పుడు 'యేది ముద్దు'? అని మధురవాణి రామప్పంతుల్ని ముద్దు పెట్టుకుంటుంది. అదే సీనులో గిరీశం రాకుండా పెళ్ళివంటలకని పూటకూళ్ళమ్మను కుదర్చమంటుంది మధురవాణి. దాందెబ్బ నీకేం తెలుసు? మాదొడ్డసలహా చెప్పావు. యేదీ ముద్దు - అని మధురవాణని ముద్దు పెట్టుకుంటూవుండగా, లుబ్ధావధాన్లు వుత్తరంచేత పట్టుకుని ప్రవేశిస్తుండగా అదిచూసి 'యేమిటీ అభావ చేష్టలూ!' అంటాడు. దానికి రామప్పంతులు గతుక్కుమని మావాడ పడుచువాళ్లంగదా! అయినా నా మధురవాణిని నేను నడివీధిలో ముద్దెట్టుకుంటే నన్ను అనేవాడెవడు? అని ఛాలెంజి చేస్తాడు. ఇదే సీనులో గిరీశం లుబ్ధావధాన్లుకి రాసిన పెద్ద ఉత్తరంలో బిగ్ యాప్ అనగా పెద్ద- వీడి సిగదరగా!

యేం వాడికి పోయేకాలం! పీడిమీద తక్షణం డామేజి దావా పడేస్తానని అన్నప్పుడు మధురవాణికి నవ్వొచ్చి ఆపుకోజాలక, విరగబడి నవ్వుతుంది. రామప్పంతులు బాగా ఇరిటేట్ అయి 'నాతోడేమిటి? నేను చస్తే నీకు ఆనందమే' అని చెప్తాడు. పరుషంతో, శాడిస్టిక్‌గా. అప్పుడు మధురవాణి ముక్కు మీద వేలుంచి, రామప్పంతులు దగ్గరకు వెళ్ళి, శిరస్సును కౌగిలించుకొని, ముద్దెట్టుకొంటుంది. 'యేమి దుష్టమాటా?'' అని ఖండిస్తుంది. ఈ నాటకంలో యింత వరకు మధురవాణి చెల్లించిన ముద్దులు షుమారు అయిదు. అందులో నాలుగు రామప్పంతులుకే దక్కాయి. ఆమె యిచ్చినవి మూడయితే రామప్పంతులు పెట్టుకున్నవి రెండు. ఆమె యిచ్చిన ముద్దులలో ఒకటి శిష్యుడికి దక్కింది. కన్యాశుల్కంలో యీ దృశ్యంలోనే ఉత్తరంలో గాడిదల గురించి లుబ్ధావధన్లు మధురవాణి వున్నాయనీ గాడిదలనెందుకు తెమ్మన్నావయా నా నెత్తిమీదికి అని లుబ్ధావధన్లు అంటారు. రామప్పంతులు లేదంటూ వాదిస్తాడు. డామేజి దావా పడేస్తానంటాడు. అదే అంకం నాల్గవ స్థలంలో రామప్పంతులు యింటిలోనికి వెళ్ళగానే మధురవాణి సావిడి వెనకతలుపు పైనుంచి వేసి, కొండిబొట్లును లోపలికి రమ్మని సొంజ్ఞ చేసి ముద్దెట్టుకొంటుంది. కొండిబొట్లు ఆనందపడిపోయి మధురవాణితో 'మధురవాణీ యిదుగో పంతులిచ్చిన బేడ, యిదుగో హెడ్డుగారిచ్చిన పావలా, ఇంద వెండి తొడి పాడుంకాయ అని మధురవాణికి స్తాడు. మధురవాణి పుచ్చుకుని' నువ్వు మంచివాడివి, యీవేళ నుంచీ నీకూ నాకూ నేస్తం – తెలిసిందా అని మరి వకసారి ముద్దుపెట్టుకొని ఇక వెళ్ళు అని పంపించి వేస్తుంది. కొండిబొట్లుని రామప్పంతులు మధురవాణి మీద కాపలా పెట్టి లోపలనుంచి హెడ్డువస్తే తనకు చెప్పమని చెప్పాడు. హెడ్డుని రామప్పంతులు కలవకూడదు.

పంచమాంకం, రెండవ స్థలం, రామప్పంతులు యింట్లో కొట్టుగది. మధురవాణి భుక్త, పోలిసెట్టి, సిద్ధాంతి పేకాడుతూ వుంటారు, బేస్తు. పూజారి గురవయ్య ఆటచూస్తూ వుంటాడు. ఇంతలో పంతులు వచ్చినట్లు తలుపుచప్పుడు గొంతుక వినిపిస్తాయి. దొడ్డి తలుపుకు కప్ప తాళం వేసుంటుంది. మధురవాణి దీపాలు ఆర్పి పైకి వెళ్లి గది తలుపువేసి గొళ్ళెం బిగించి తలుపు అదే పనితడుతూ వుంటే సంభాషిస్తుంది.

పంతులు గొంతుకతో శిష్యుడు మాట్లాడి మధురవాణి మెళ్ళో కంటె వేస్తాడు. 'ఔరా ఇంద్రజాలీ, పంతులు గొంతుక యెలా పట్టావు? నన్నే మోసపుచ్చితివే?' అని రెక్క పట్టుకుని గదిలోకి తీసికెళ్ళి 'యీ చిల్లంగి కళ్లు నీకేదేవుడిచ్చాడు?' అని శిష్యుణ్ని ముద్దు పెట్టుకుంటుంది. ఇది శిష్యుని కిచ్చిన రెండో ముద్దు. ఇక్కడ అప్పారావుగారు శిష్యునిచేత వెంట్రిలోక్విజం చేయించారు. శిష్యుడు ముద్దెట్టుకోనంటే లుబ్ధావధాన్లు యింట్లో యేం విచిత్రాలు చేశావో చెప్పమంటే చేస్తానం'టాడు. ముద్దెట్టుకోడానికి నీకు నేను తగునా అంటే 'ముద్దెట్టుకుంటే యెంగిలౌతుంది' అంటాడు శిష్యుడు. నీకున్న బుద్ధి నీ పెద్దలికి లేదంటుంది మధురవాణి. నన్ను నిష్కారణంగా భయపెట్టావు అందుకు శిక్షగా నీ బుగ్గలు కొరికేతునా అంటుంది మధురవాణి.

కన్యాశుల్కం పంచమాంకంలో నాల్గవ స్థలం రామచంద్రపురం అగ్రహారంలో సారాయి దుకాణం వెనక తోటలో కాళీమందిరం యెదటి మంటపం. ఈ సీనులో యోగిని ఒకతె గ్రామ మునసబు బైరాగి, సాతాని మనివాళ్ళయ్య జంగం వీరేశులకు సారా గ్లాసులందిస్తూ వుంటుంది. హవల్దారు యోగినిని 'పిల్లా! చిలుంభరాయించి తే' అంటాడు. మునసబు నామాలోడు పిల్లని మూలకి తీసుకెళ్ళి ముద్దెట్టుకుంటున్నాడం టాడు. చెయ్యి విడిపించుకుని సిగ్గుతో ఏకాంత ఉపదేశం చేస్తున్నాడని అంటుంది. దుకాణదారు యోగినితో తల్లీ, నా తంబూరా తెచ్చి భాయిగారికి యియ్యి అంటాడు. అప్పుడు మునసబు యీతూరి యీరేచ ఉప్పుదేశం చేస్తున్నాడంటాడు. దానికి దుకాణదారు 'గొప్పవారున్నప్పుడు ఆస్సాలేటి భాయీ' అంటాడు. దృశ్యం రక్తికట్ట డానికి యోగినికి రెండు దొంగముద్దుల్ని యిప్పించారు పంతులు గారు. అదీ చమత్కారం!

అదే అంకం ఆరవ స్థలంలో రామప్పంతులు అసిరిగాడితో మాట్లాడి వాడికి మరో రూపాయిచ్చి లుబ్ధావధాన్లు గదిలో పక్కేసుకు పడుకున్న మీనాక్షిని పిలవమంటాడు. మీనాక్షి వస్తుంది. ప్రమిదతో దీపం తెచ్చి గూటిలో వుంచుతుంది. రామప్పంతులు ఒత్తి తగ్గించి మీనాక్షిని ముద్దు పెట్టుకుంటాడు. ఈ సీనులోనే మీనాక్షి మూకుడుతో వడపప్పు, కొబ్బరి ముక్కలు తెచ్చిపెడుతుంది రామప్పంతులు ఆకలేస్తున్నదంటే. దెయ్యానికెట్టేంది తింటున్నావయ్యా అంటాడు అసిరిగాడు. ఆడవాళ్ళు దారుణం మనుషులు అని మీనాక్షి మీద విసుక్కుంటాడు రామప్పంతులు.

ఇదే అంకం ఆరవ స్థలంలో రామప్పంతులు యింట్లో లోపల నుంచి మధురవాణి కంటె గురించి అడుగుతుంది. మీనాక్షి తనను రామప్పంతులు ఎత్తుకుని కౌగిలించు కుంటే తండ్రి కొట్టే యింట్లోంచి బయటకు గెంటేశాడని చెబుతుంది. మధురవాణి కనిస్టేబుతో పోతోంది గనక ఆమెను వదిలేసి మీనాక్షిని రాజమండ్రం తీసుకుపోయి పెళ్ళాడతానంటాడు రామప్పంతులు. ఆ మాటలు మీనాక్షి మధురవాణితో అంటుంది. మధురవాణి మంగళహారతి తెస్తానని లోపలికి వెళ్తుంది. తలుపు సందు లోంచి చూసి మీనాక్షిని ముద్దెట్టుకుని 'యెంత పనిచేశావూ! దాంతో చెప్పేశావు! రహస్యంగా లేచిపోయి పెళ్ళి చేసుకోవాలి గాని, అల్లరి చేసుకుంటే యలాగా! అని సముదాయిస్తాడు. రామప్పంతులు తనింట్లోకి తను వెళ్ళలేని స్థితిలో యిరుక్కుం టాడు.

కన్యాశుల్కం షష్ఠాంకం ఆరవ స్థలం రామచంద్రపుర అగ్రహారంలో మధురవాణి బసలో గదిలోకి కరటకశాస్త్రి, శిష్యుడు ప్రవేశిస్తారు. గురువుగారికి పదివేల దండాలు, శిష్యుడికొక చిన్న ముద్దు అని ముద్దు పెట్టుగుంటే నా అల్లుణ్ని చెడగొట్టకు అంటాడు కరకటశాస్త్రి. మిమ్మల్నిద్దర్నీ జెయిల్లో పెడతారని మధురవాణి బెదిరిస్తుంది. నాట కంలో ఆడ వేషంగాక జీవితంలో ఆడవేషం వేయడం వలన వచ్చిన చిక్కులతోబాటు

కంటె ఎత్తుకు పారిపోయి రావడం వలన రామప్పంతులు వేసిన కుయుక్తులు ప్రాణం మీదకి వచ్చాయని మధురవాణి బెదిరిస్తుంది.

గురువుని వదిలేసి తన శిష్యరికం చేస్తే రక్షిస్తానంటుంది మధురవాణి. ఏం చేయమంటే అది చేస్తానంటాడు. 'నన్ను ముద్దెట్టుకోమన్నపుడల్లా ముద్దెట్టుకోవాలి' అంటుంది మధురవాణి. శిష్యుడు ముద్దెట్టుకుంటాను అని ఒప్పుకుంటాడు. కరటక శాస్త్రి, సౌజన్యరావు పంతులుగారి గురించి చెప్పి 'వేశ్య' అన్న మాట కూడా రాకూడదు ఆయన యాంటీనాచ్ అని చెప్తాడు.

కన్యాశుల్కం సప్తమాంకం ఆరవ స్థలం సౌజన్యరావు పంతులు మేడపైన పడక గదిలోకి మగవేషంలో మధురవాణి ప్రవేశించి ఖూనీ కేసును మంచులా విడగొాడు తుంది. గిరీశం ప్రగల్భాలు కట్టడతాయి. పెద్దవారి యెడలకూడా మంచిగా వుండటా నికి ప్రయత్నిస్తాను అంటుంది. మగవేషంలో వున్న మధురవాణి. లుబ్ధావధాన్లుకు ఉరిశిక్ష తప్పించడానికి సౌజన్యారావు పంతులను 'ఒక చిన్నముద్దుకు కరువో' అని ఒప్పిస్తుంది. మధురవాణి వెళ్ళబోతుంటే వెళ్ళకు నీకు ముద్దా కావాలి? యేం వెర్రి మనిషివి? అంటాడు సౌజన్యారావు పంతులు. మధురవాణి గుంటూరు శాస్త్రులుగు రించి శిష్యుడి గురించి నిజంచెప్పి కేసును విడగొడుతుంది. 'నా ఫీజు యిచ్చి మరీ నిద్రపోండి' అంటుంది మధురవాణి. బీదవాడ్ని యిచ్చుకోలేనే అంటాడు సౌజన్యా రావు పంతులు. 'నీవు సొగసరివి. ముద్దు చేదని కాదు. వ్రతభంగంకదా అని దిగులు' అని యెట్టకేలకు మధురవాణిని ముద్దు పెట్టుకొనబోతాడు. అప్పుడు 'ఆగండి' అని 'చెడనివారిని చెడగొట్ట వద్దని చెప్పింది మాతల్లి' అని సౌజన్యారావు వ్రతాన్ని కాపాడుతుంది.

కన్యాశుల్కం నాటకం సౌజన్యారావు యివ్వని ముద్దుతో ఆఖరవుతుంది. ఈ నాటకంలో వున్న ముద్దుల విలవను విజ్ఞులు సమీక్షించి ఆనందించాలి! ఇంతవరకూ యీ దృక్పథంతో కన్యాశుల్కం నాటకాన్ని యవరూ పరిశీలించలేదు. మధురవాణి ముద్దుల్ని అందరికీ పంచి పెట్టింది. తనకేమీ మిగుల్చుకోలేదు- సౌజన్యారావు ముద్దు అడిగీ చివరకు వద్దనుకుంది. కన్యాశుల్కంలో ముద్దుల్ని గురించి ముచ్చటించిన మొదటివాడ్ని నేనే! అయినా మనకు తెలీకుండా మధురవాణి ఎవరెవరికి ఎన్ని ముద్దులిచ్చిందో?

అప్పారావుగారు కవితా న్యాయంకొరకు మధురవాణికి సౌజన్యారావు పంతులుచేత భగవద్గీత యిప్పించి 'వేశ్యావృత్తి మానినట్లు చూపించారుగాని' భగవద్గీత పట్టుకున్న మధురవాణి ఎవరిక్కావాలి? అప్పారావుగారికి కూడా అక్కర్లేదు ఆమాటకొస్తే-

# మధురవాణితో గురజాడ

## ఇంటర్వ్యూ (ఊహాజనితం)

మధురవాణి: రండి రండి కామ్రేడ్ గురజాడ గారూ?

గురజాడ: ఏవిటీ వికారం?

మధురవాణి: రెండు కాళ్ళ గాడిదలు మిమ్మల్ని కవిగా గుర్తించలేదనీ, అటువంటి గాడిదలకి యింకా సన్మానాలు జరుగుతున్నాయనీ... (నవ్వుతుంది)

గురజాడ : గాడిద లేమిటి? నన్ను చూసేనా ఆ నవ్వు...

మధురవాణి: రామ! రామ! శ్రీశ్రీ మాటలకి నవ్వొచ్చి అలా నవ్వాను. కమ్యూనిస్టులు మిమ్మల్ని కామ్రేడ్ గా మార్చారని అంటే (నవ్వుతుంది)

గురజాడ : నిన్ను ముద్దుచేసి నా పీకలమీదికి తెచ్చుకున్నాను.

మధురవాణి: అవురా యెంత మాటన్నారు? మీ రచనలన్నీ నష్టమైపోయి ఒక్క దేశభక్తి గీతం మిగిలినా చాలన్నాడు. మీ శిష్యుడు కామ్రేడ్ శ్రీశ్రీ. అంటే కన్యాశుల్కం నష్టమైపోయి మధురవాణి లేకపోయినా యీ లోకానికి అందులో ఈ కళింగ రాజ్యానికేవీ లోటు వుండదనే గదా తాత్పర్యం?

గురజాడ : నువ్వు అడిగావు గనక చెబ్తున్నాను విను. వెనక సభల్లో రాయప్రోలు గీతం 'ఏదేశ మేగినా యెందుకాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని' పాడుతూ వుంటే, మన కుర్రాళ్ళకి 'దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్' అని పాడేలాగా దేశభక్తి గీతం రాసిచ్చా – వాళ్ళు అది పాడినపుడల్లా వీళ్ళు యిది పాడే వారు. అదీ కథ.

మధురవాణి: అందుకా వాళ్ళు మిమ్మల్ని కామ్రేడ్ గురజాడ అన్నారు? (నవ్వుతుంది)

గురజాడ : నిన్ను కామ్రేడ్ మధురవాణి అనలేదనా నీకానవ్వు?!

మధురవాణి: మీరు వేగుచుక్క అయితే మీకు తోకచుక్క కదా శ్రీశ్రీ. మధ్య నేనెవతెను? సానిదాన్ని కామ్రేడ్ అని పిలిచే ధైర్యం యెవరికుంది? మీకు మొదట రాసిన నాటకంలో నేను దిష్టిబొమ్మలా వున్నాను. అలా చేశారేమిటి కామ్రేడ్ ?

గురజాడ : వుండు జ్ఞాపకం చేసుకోనీ. బౌహద్బీ మొదట్లో రామప్పంతులుంచుకున్న సానిగా కదూ చిత్రిస్తి–అందుకే నిన్నపుడు Colourless Iniquityగా వున్నావన్నాను.

మధురవాణి: అదుగో మిమ్మల్ని కా(మ్రేడ్ అన్నందుకు నన్నేదో యింగ్లీషులో తిడుతున్నారు. (గునుస్తుంది) మీకిది తగునా?

గురజాడ : సొగసైన నీ వంటి స్త్రీకి అలకే అలంకారం Colourless Iniquity అంటే 'అందంలేని పాపం' లాంటిది. కోపం తెచ్చుకోకు. అన్నట్లు నీకు కా(మ్రేడ్ గిరీశం ఇంగ్లీషు చెప్పే వాడనుకుంటాను.

మధురవాణి: అతణ్ని కా(మ్రేడ్ అని పాపం వాళ్ళు అనలేదు. మీరంటున్నారు. గిరీశం కొన్నాళ్ళు నన్నుంచుకున్నారు.

గురజాడ : వాడి సంగతి నాకా చెప్తావు? మొట్టమొదటి నాటకంలో వాడుంచుకున్న సాని 'మహలక్ష్మి' నువ్వు కాదు.

మధురవాణి: మరయితే ఆ మహలక్ష్మి నెందుకు తీసేశారు?

గురజాడ : అది వేరే కథ. నేను చెప్పగూడదు. నువ్వు వినకూడదు.

మధురవాణి: కా(మ్రేడ్ మహలక్ష్మి మీ చెప్పిన మాట వినలేదు. అందుకు తీసేశారు. రణపెంకె అవునా?

గురజాడ : ఈ కా(మ్రేడితంతో నన్ను చంపేస్తున్నావు. ఆవిడ ఆనంద గజపతి మహారాజా వారి ఆస్థాన విద్వాంసురాలు. ఆమె పాడినప్పుడే ఎవరైనా వినాల్సిందే కాని, మహారాజా వారైనా పాడమన్నపుడు పాడేది కాదట. మహాగొప్ప సంగీత విద్వాంసురాలు. సాయం(త్రం చీకటి కసుమరుగయ్యే వేళకు ఆదిభట్ల నారాయణదాసు వంటి హేమాహేమీలు ఆమె యింటివద్ద హాజరయి కల్వంలో భంగుపత్తి నూరుతూ ఆమెకు చేదోడు వాదోడుగా పనుల్లో కల్పించుకుంటూ పడిగాపులు పడివుండేవారట.

మధురవాణి: ఎందుకట?

గురజాడ : ఉండీ ఉడిగీ ఆమె ఓ రాగం, ఓ కీర్తన, ఓ పల్లవి విసిరితే పట్టుకుందామని. ఈమెని మద్దెల మహలక్ష్మి అనేవారు కూడా.

మధురవాణి: బాగుంది. యింతటి మహా సంగీత విద్వాంసురాలినా మీరు ఆ గిరీశానికి సానిని చేసింది!

గురజాడ : పొరపాటయింది. ఎస్టేటు ఎస్టేటంతా గొడవ చేస్తే యిక మన ఆబోరు దక్కదని మహలక్ష్మిని తీసేసి నీకు తగిలించాను.

మధురవాణి: చాల్చాలు! ఆనంద గజపతి మహారాజా వారు ఒకవేళ హఠాత్తుగా మద్దెల మహలక్ష్మి పాట వినాలని వస్తే అప్పుడు నారాయణదాసుగారు వగైరా మీరంతా మహలక్ష్మి మంచం (క్రింద దాక్కునేవారా?

గురజాడ : మంచం కింద దాక్కోవడ మేమిటి? మహారాజా వారెక్కడకూ వెళ్ళరు. అంతావారి వద్దకే పిలిపించుకుంటారు... తెలుసా?

మధురవాణి: ఏమి మహాకవులండీ మీరు? పూటకూళ్ళమ్మ వస్తే గిరీశం గారు వచ్చి మా మంచం క్రింద దాక్కోలేదా? ఆ సీను మహాలక్ష్మి గారింట్లో మహారాజావారు వస్తే మీ కట్లాటి అనుభవం అయిందేమోనని నా అనుమానం.

గురజాడ : ఏ సభకయినా, నాటకానికయినా దర్జాగా మహారాజా వారి కూడా వెళ్తే వెళ్తాను. మంచం క్రింద దాక్కోవడం ఖర్మ నాకేమి?

మధురవాణి: అహా ఊరికే తెలుసుకుందుకు అడిగా. అన్నట్లు మీ బావమరదులిద్దరూ చదువుకుంటూనే సానులున్నించుకున్నారని విన్నా. మీరు వెళ్ళినపుడు మీ బావమరిది నరసరాజు మీరు వస్తున్నారని జడిసి పొడుగు సుందరి మంచం కింద దాక్కుని వుండవచ్చు కదా!

గురజాడ : పొడుగు సుందరెవత్తి?

మధురవాణి: అదేమో మీకే తెలియాలి (ఇద్దరూ కలిసి నవ్వుతారు) మీరు యాంటీ నాచ్ ఆ?

గురజాడ : సానిదాని వృత్తి అది. ఆమెకు తన వృత్తిపట్ల నిజాయితీ వుంది. వివాహబంధాన్ని తేలికచేసి పవిత్రులుగా నటిస్తూ వ్యభిచారం చేసే అనేకమంది స్త్రీ పురుషుల కంటె సానిదే మంచిది.

మధురవాణి: అందుకే కామ్రేడ్సంతా మీకు బ్రహ్మరథం పట్టేది (నవ్వు)

గురజాడ : జీవితాన్ని నేనెప్పుడూ చులకనగా తీసుకోలేదు. పైకి హాస్యంగా కనపడే దాని వెనుక బలమైన నైతిక భావాన్ని జొప్పించాను. గ్రహించు, నేను సీరియస్ మనిషిని.

మధురవాణి: తెలుస్తోంది. నాటకం చివర నాచేతిలో భగవద్గీత పెట్టించి అమ్మయ్య అని మీరు తప్పుకున్నారు.

గురజాడ : మరి నేను కామ్రేడ్ ని ఎలా కాగలిగాను. బేహద్బి వుండు నీ చెవి (అని మధురవాణి చెవి మెలిపెట్టబోతాడు)

మధురవాణి: ఇదిగో మీ కిష్టమైన మామిడి పళ్ళు. అదిగో మామిడి తాండ్ర. నా చెవి వదిలేయండి.

గురజాడ : I Shall be terrible as I was humorous

మధురవాణి: మీ యింగ్లీషు బాగుంది. గిరీశంగారు యింగ్లీషు మాట్లాడుతూ వుంటే దొరలు మాట్లాడుతున్నట్లు వుండేది. మొదట్లో మీరు నా కంటె కిచ్చిన ప్రాముఖ్యం నాకిచ్చారు కాదు. అందుకే అందం లేని పాపంలా నిలబడ్డాను. తరవాత—

గురజాడ : తరువాత నీవే నేను నేనే నీవు.

మధురవాణి: రాజా! ఆ రోజుల్లో నిన్ను చూసి అంతా భయపడే వారట, నిజమా?

గురజాడ : నన్ను రాజా అని ఆ పేరుతో తాతాచార్యులు పిలిచేవాడు. నీకెల్లా తెలుసు? నీకు పుణ్యం వుంటుంది. నన్ను నువ్వు అని పిలవకు.

మధురవాణి: త్వమే వాహం. వీణ వాయిస్తారా? యివ్వనా? అదేవిటి చేతులు అలా వణుకుతున్నాయి?

గురజాడ : కోకోనైనూ కాస్త ఆగి కాఫీ యియ్యి. నరాల నిస్సత్తువు పట్టుకుంది.

మధురవాణి: గిరీశంగారికి చలిదివణ్ణం, చేదతో బావిలోంచి నీళ్ళు తోడ్డం ఒక్కటే ఏర్పాటుచేశారు గాని, కాస్త నైనుగాని విస్కీ గాని యివ్వలేకపోయారు. మీరేం మహాకవులండీ?

గురజాడ : నన్ను కవిగా ఎవరూ వప్పుకోందే? డ్రాయింగ్ షీటు పట్రా నీ బొమ్మ గీస్తా.

మధురవాణి: అవును మీరు చిత్రకారులే. నా బొమ్మ గీస్తే నాకివ్వరు. దాన్ని మీరే మోహించి వుంచేసుకుంటారు.

గురజాడ : ఒక కవి తన రచన చూసి తానే పరవశించి పోయాడంటే అందులో నిజంగా జీవం వుందన్న మాట.

మధురవాణి: నన్నెదురుగా పెట్టుకునా మీరా మాటలనడం?

గురజాడ : నువ్వు రామప్పంతులుతోనూ, గిరీశంతోనూ, పిల్లి ఎలుకలతో ఆడుకున్నట్లు నాతో ఆడుకోలేవు. వచ్చేటప్పుడు నీ దగ్గరకు కళ్ళు మూసుకుపోయి వచ్చినవాడు భ్రమలు పటాపంచలై వెళ్ళేప్పుడు కళ్ళు తెరుచుకుని వెళ్ళిపోతాడు, గిరీశం లాగా.

మధురవాణి: డామిట్ కథ అడ్డంగా తిరిగింది మీకా? గిరీశం గారికా? (నవ్వు)

(ఇంటర్వ్యూ–మిగతా వచ్చే సంచికలో)

– పురాణం సుబ్రహ్మణ్య శర్మ

# 'సంపాదకునికి ఒక లేఖ'

జస్టిస్ పి.ఎ. చౌదరి

తెలుగులో సీరియస్ జర్నల్స్ లేకపోవడం మన సమాజానికి తీవ్రమైన లోటుగా భావించాలి. మార్కెటులో అలాంటివి నిలవ లేకపోవటానికి గల కారణాలను వెదికి చూస్తే ఒక ముఖ్య కారణం, మనం ఈనాడు అనుసరిస్తున్న బిట్టు-ఆన్సరు విధ్యావిధానమేమో అనిపిస్తుంది. ఈ పద్ధతి వల్ల ఈనాటి సెకండరీ విద్యావిధానం చాలా లొసుగుల్లో మునిగిపోయింది. ఉదాహరణకు కారల్ మార్క్స ——— వ్రాసాడు. (వేదం, బైబిల్, హేమ్లెట్, కాపిటల్) అన్న ప్రశ్నకు వెంటనే జవాబు రాయగల విద్యార్థి సయితం మార్క్స వ్రాసిన కాపిటల్ గురించికాని దాని పూర్వాపరాలను గూర్చి కాని ఏమి తెలుసుకోనక్కర్లేదు. అట్లాగే కవిరాజు ——— ——— వ్రాసాడు. (విరాటపర్వం, భాగవతం, విష్ణుపురాణం, ఖూనీ) అన్న ప్రశ్నకు సమాధానం వ్రాయగల విద్యార్థికూడా. పూర్వపు రోజుల్లోనైతే కాపిటల్ని గురించికాని, ఖూనీని గురించిగాని కొంతలో కొంత విద్యార్థికి తెలిసి ఉంటే కాని ఆవిషయంపై పది పంక్తులు వ్రాయ నలవి అయ్యేదికాదు. ఆనాటి బోధనా పద్ధతిద్వారా విద్యార్థికి విషయ పరిజ్ఞానం కొంతలో కొంత అలవడేది. మరి ఈ కాలంలో నీతిచంద్రిక చదవకుండానే చిన్నయసూరిని పొగడవచ్చును. Erich Fromm పేరయినా వినకుండానే ఆయన ఫిలాసఫీతో నేను ఏకీభవించలేనన వచ్చు. ఈ బిట్టు ఆన్సరు చదువులు ఏ మహనీయుడు మన నెత్తిన రుద్దాడోకాని అవి జర్నలిజానికి సరిపోతే సరిపోవచ్చు గాని పాండిత్యానికి పనికి రావని గట్టిగా చెప్పవచ్చు. సెకండరీ స్కూళ్లలో పునాదులు లేకుండా కాలేజీలో విజ్ఞానం ఎదగదు. అనేకులు సెకండరీ చదువులు దాటి కాలేజీలకు పోనూ లేరు. అందువల్లే గావచ్చు, మన జ్ఞానతృష్ణ క్రమేపి చల్లారిపోతుంది. సినిమా పత్రికకు ఉన్నవ్యాప్తి సాహిత్య పత్రికకు లేకపోవడం ఈ మానసిక దౌర్భాగ్యానికి గుర్తు. వ్రాతకు విలువతగ్గి నోటి మాటతో జీవితం నెట్టుకొచ్చే రోజులు వచ్చాయి కాబట్టే ఈ రోజు నిత్యం నడిచే ప్రెస్ కాన్ఫరెన్స్లు, సాహితీ సభలు పెట్టడానికి వీలవుతుంది. న్యాయవాద వృత్తిలో సయితం 'లాక్' (Locke) తో గానీ 'మిల్' (Mill) తోగాని పరిచయం ఉన్నవారు లోపించడానికి కూడా ఇదే హేతువు ఏమో. ఈలోపాన్ని ఎంతో కొంతగా పూడ్చడానికి మీ ''మిసిమి'' ప్రయత్నించడం ఎంతైనా ప్రశంసార్హము. ఖరీదైన పేపరు మీద చక్కని ముద్రణతో గెటప్తో కారుచవుకగా పత్రికని పాఠకులకు నెలనెలా అందించే మీరు అభినందనీయులు. అయితే ఈమధ్య మార్క్స్మీద రసెల్ మీద వచ్చిన వ్రాతలు నాకు చాలా మనస్తాపం కలిగించాయని చెప్పకుండా ఉండలేకపోతున్నాను. నవీన యుగంలో మానవ చరిత్రను ఒక మలుపు త్రిప్పిన

వాళ్లలో మార్క్స్ అగ్రగణ్యుడు. ఐన్‌స్టీన్, ఫ్రాయిడ్ , మార్క్స్‌లు నూతన భావనా రీతికి అధినాథులన్న మాటల్లో కించిత్తైన అతిశయోక్తి లేదు. మార్క్స్ ప్రతిపాదించిన ఒరవడిలోనే ఈనాటివరకు మనం చరిత్రను అర్థంచేసుకొంటున్నాం. "To-day's isms" అనే పుస్తకంలో Ebestain (pages 3,4) వ్రాస్తూ, "Our understanding of history has gained immensely from Marx's Economic Inter pretation. It is virtually impossible to write history today without some attention at least to the relation of economic forces and conflicts to political, military and international issues." అన్నాడు. గల్ఫ్ యుద్ధం జరగటానికి కారణం ఆయిల్ నిక్షేపాలపై అమెరికా ఆధిపత్యం కావాలనుకోవటమేనని అందరు అంగీకరిస్తారు. కాని వారిలో ఎంత మందికి తెలుసు అలా అనుకుంటున్న సమయంలో వాళ్లు శుద్ధ మార్క్సిస్టులాగా ఆలోచిస్తున్నారని. ప్రపంచ ఆర్థికశాస్త్రవేత్తల్లో పదిమందిని లెక్కపెడితే అందులో మార్క్స్‌ని ఒకనిగా లెక్కగట్టాలన్నాడు షుమ్‌పీటర్. దీని అర్థం మార్క్స్‌ని దేవుని చేయాలనికాదు. ఆయన సిద్ధాంతాన్ని వక్రీకరించి మానవ జాతికి ఘోరమైన కీడుచేసారనేది నిజం. మార్క్స్‌పై ఇతరులు మోపే నిందలుగాని, చేసే మెప్పులుగాని నమ్మవలసిన అవసరం కూడాలేదు. ఆయన వ్రాసిన రచనలు పరిశీలించి ఆయన చేసిన సిద్ధాంతమేమిటో తేల్చి అది ఎలా తప్పో, ఎలా ఒప్పో చూపించవచ్చు. దానికి బదులు ఆయన కోపిష్ఠి అని, ఆయన కాపీయిష్ట్ అని, దోపిడీదారు అని వ్రాసి ఆయనను పండితుడుకాడని, శాస్త్రవేత్తకాడని తూలనాడి ఆయనకు హెలన్‌తో ఉన్న సెక్సువల్ (Sexual) సంబంధాలను చెప్పి కించపరచుతూ ఉండటం ఆ మహనీయుని ఉన్నతికి కాని శాస్త్రవిజ్ఞానానికి కాని తగదని చెప్పవచ్చు. కాపిటల్ కి ఆయనవ్రాసిన పీఠికలో పండితాభిప్రాయానికి తల ఒగ్గుతానేగాని, పామరుల అభిప్రాయానికి తలఒగ్గనన్నాడు. ఆయన నిర్మించుకున్న ఘనత ఇతరుల కితాబులపై ఆధారపడే అంత పేలవమైంది గాదు.

ఇక రసెల్‌ను గురించి వ్రాసింది మరీ ఘోరంగా ఉంది. రసెల్ అరిస్టోక్రాటిక్ కుటుంబంలో పుట్టి అరిస్టోక్రాటిక్ లక్షణాలయిన నిర్భయత్వం, సొంత ఆలోచనా, సొంత అభిప్రాయం కలిగి ఉండటం, మామూలు జన సందోహానికి దూరంగా ఉండటం లాంటి గుణాలను పునికి పుచ్చుకున్నాడు. ఆయన తాత లార్డ్ రసెల్ విగ్ ప్రధానిగా మొట్టమొదటిసారి ఓటింగ్ హక్కుని విస్తృత పరిచాడు. ఆయన్ని పెంచిన ముత్తవ్వ ప్యూరిటన్ తెగకు చెందిన అతి ఉత్తమ క్రిస్టియన్ మతస్థురాలు. ఆమె దగ్గర నుంచి నేర్చిన బైబిల్ సూక్తి "thou shall not follow a multitude to do evil", రసెల్ తన జీవిత నౌకాయానానికి చుక్కానిగా పెట్టుకొన్నాడు. మానవస్వేచ్ఛ కొరకు అహర్నిశలు శ్రమించాడు. అసహాయుల ఆక్రందనలు విని చలించాడు. మతస్థుల మౌఢ్యంతో విరామమెరుగని పోరాటం సల్పాడు. నియంతల క్రూరత్వాన్ని ఎదిరించాడు. తన సుదీర్ఘ జీవిత యాత్రలో

ప్రపంచంలో ఏమూలనైనా జరిగే దౌర్జన్యాన్ని, దుర్మార్గాన్ని ఎదిరించి పోరాడాడు. ఆ ధర్మయుద్ధంలో అనేకమంది మిత్రులను శత్రువులుగాను, శత్రువులను మిత్రులుగానూ చేసుకొన్నాడు. తన వ్యక్తిత్వాన్ని గురించి వ్రాస్తూ కన్సరేటివ్‌లు తనను ''లేబరైట్'' ననీ, లేబరైట్లు సోషలిస్టు నని, సోషలిష్టులు కమ్యునిష్టునని, కమ్యునిష్టులు ఫాసిష్టుననీ, ఫాసిష్టులు తనను వారి యొక్క ప్రధాన శత్రువునని భావిస్తారని సగర్వంగా చెప్పుకొన్నాడు. సోవియట్ విప్లవం తరువాత రష్యాపోయిన మేధావులందరిలోనూ రసెల్ ఒక్కడు మాత్రమే సోవియట్ విధానం నియంతృత్వానికి తప్పక దారితీస్తుందని వ్రాసాడు. ఒకప్రక్క శాస్త్రజ్ఞానాభివృద్ధికి సంతోషిస్తూ, వేరొక ప్రక్క సృష్టి రహస్యం దొరకదేమోనన్న సందేహంతో బాధపడుతూ మానవ సేవకి తన జీవితాన్ని అంకితం చేసిన సత్య ప్రియుడు.

ఒక ప్రక్క సోషలిస్టునని చెప్పుకుంటూనే ప్రపంచంలో ఉన్న అన్ని సోషలిష్టు ప్రభుత్వాలని మనస్ఫూర్తిగా ఎదిరించాడు, ఖండించాడు. మానవాళి మనుగడకు అణుబాంబు యుద్ధం ఎంత ప్రమాదకరమో ప్రపంచానికి తెలియచెప్పిన శాస్త్రజ్ఞుడు ఆయనే. వియత్నాం యుద్ధంలో అమెరికన్లు పౌరులపై జరిపిన అత్యాచారాలను నిరపరాధులయిన శాకోవాంజిటిలను అమెరికన్లు ఉరితీయటాన్ని ఆయన ఏనాడు క్షమించలేకపోయాడు. పాతని అంగీకరించలేక క్రొత్తని ఆహ్వానించలేక జీవితమంతా మనోవ్యాకులతకు పాలయ్యాడు. ఒక్క గణితంలోనే certainity ఉందని సంతృప్తి పడ్డాడు. 1913లో వైట్‌హెడ్ తో కలిసి Principles of Mathematica వ్రాసి విజ్ఞాన ప్రపంచంలో తన కాంతి ప్రతిష్ఠలను శాశ్వతంగా నిర్మించుకున్నాడు. ఆయన సలిపిన కృషి ఫలితంగా గణిత శాస్త్రం, తత్వశాస్త్రంగా క్రొత్త అర్థాన్ని పొందింది. కొందరు తమ చనిపోయిన భార్యల అక్కచెల్లెళ్లను పెండ్లాడతారు అన్న సులభమయిన నాలుగు మాటల్ని తాను వ్రాయదల్చుకుంటే కొన్ని ఏండ్లు కృషి చేస్తేనేగాని అర్థం కానంత జటిలంగా వ్రాయగలనన్నాడు. మేధావులకిచ్చే అత్యున్నతమైన 'ఆర్డర్ ఆఫ్ మెరిట్' అవార్డు చివరి దశలో బ్రిటిష్ రాజు చేతుల్లోనించి స్వీకరించాడు. సాహిత్య రంగంలో ఆయనకు 1950లో నోబెల్ బహుమతి లభించింది.

సైన్సుద్వారా, శాస్త్రంద్వారా ఇక్కడికిక్కడనే భూతల స్వర్గం నిర్మించవచ్చని ఆకాంక్షించాడు. దౌర్జన్యానికి, దారిద్ర్యానికి అవసరం లేదన్నాడు. శాంతిని ప్రేమించి యుద్ధాన్ని వ్యతిరేకించి రెండు, మూడు సార్లు జైలుకు పోయాడు. అందులో వృద్ధాప్యంలోకూడా. బ్రిటిష్ అరిష్టోక్రసీ తన బాధ్యతలను తను సరిగా నిర్వహింప చేయటంకోసమే ఆయన చేసిన పోరాటమంతా ఏమోననిపిస్తుంది. ఇలాంటి మేధావిని Complex personality ని కేవలం స్త్రీలోలుడుగా, తిరుగుబోతుగా చిత్రించడం కంటే మించిన మహాపాపం మరొకటి ఉండదేమో. ఆయన లేని లోపం మొన్న గల్ఫ్ యుద్ధంలో కొట్టవచ్చినట్టు కనిపించింది.

వాస్తవాలు చదవకుండానే రసెల్ పై వ్యాసం వ్రాసారు అని నిరూపించటానికి రెండు ఉదాహరణలు చెప్పి ఈ వ్యాసం ముగిస్తాను. మిసిమి ఆరవ పేజీలో

న్యూయార్క్ సిటీ విశ్వ విద్యాలయపు ఆచార్యత్వం ఊడిపోవటంతో రసెల్ అమెరికానుంచి తరమబడ్డట్టుగా వ్రాసారు. ఇది సత్యమైన మాటకాదు. సిటీ విశ్వవిద్యాలయపు ఉద్యోగం పోయిన తరువాత కూడా రసెల్ అమెరికాలోనే ఉండి తన ఉపాధ్యాయ వృత్తి సాగించాడు. అనేక ఉపన్యాసాలు యిచ్చాడు. అలాగే ఐదవ పేజీలో వైట్ హెడ్ తో కలిసి రసెల్ వ్రాసిన ప్రిన్సిపా మేథమాటికాకు నోబెల్ బహుమానం వచ్చింది అని వ్రాసారు. ఇదికూడ ఇంకొక అసత్యం. ప్రిన్సిపా మేథమాటికా వ్రాసిన తరువాత సుమారు 40 ఏండ్లకు రసెల్ కు 1950లో సాహిత్యానికి నోబెల్ బహుమతి ఇచ్చారు.

ఎన్ని తప్పులు ఉన్నప్పటికి రసెల్ ని గురించి బాధాకరమైన అసత్యాలు చెప్పనం తకాలం చిన్న చిన్న పొరపాట్లను ఎత్తిచూపడం తప్పని నాఉద్దేశ్యం కాదు. నేను చివరగా చెప్పేదేమిటంటే రసెల్ ను గురించి రచయిత తీవ్రంగా పరిశోధించ కనే అవ్యాసం వ్రాసారని. భావస్పష్టత, భాషా సులభత, సత్యప్రమాణం లేని రచనలు చేయరాదన్న బ్రిటిష్‌వారి నియమము మనందరికి శిరోధార్యం.★

# రచయిత సమాధానం

'మేధావుల మెతకలు'ను నిశతంగా పరిశీలించి, సహృదయంతో చౌదరిగారు చేసిన విమర్శకు రచయిత కృతజ్ఞుడు.

పాత రోజుల్లో మతాచార్యులు, దైవజ్ఞులు, పూజారులు, ప్రవక్తలు సమాజాన్ని నడిపించారు; ఏలారు; మలిచారు. వారి ప్రభ కొడిగట్టింది. ఆ శూన్యాన్ని పూడ్చడానికి ఆధునిక లౌకిక చింతనలు వచ్చారు. వొల్టేరు నుంచి రసెల్ దాకా వచ్చిన మేధావులు ఆధునిక చింతన తీరుతెన్నులను మలిచారు. మానవాళికి మార్గ నిర్దేశం చేశారు. మార్గ నిర్దేశకత్వానికి వారికున్న అర్హత లేమిటి? సత్యమంటే వారికున్న గౌరవం ఎంత? ఆ సత్యాన్ని వారెలా చేరారు? భార్య బిడ్డల (అక్రమ సంతతితో సహా) అంటే, స్నేహితులంటే వారికున్న గౌరవం ఏపాటి? వారి వ్యక్తిగత (ఆంతరంగిక), బాహ్య జీవితాల మధ్య అంతరం ఎంత? మొదలైన ప్రశ్నలకు సమాధానం చెప్పడమే ఈ శీర్షికలో జరుగుతున్న ప్రయత్నం.

ఈ ప్రయత్నంలో ఏ మేధావినీ కించపరచడం రచయిత ఉద్దేశం కాదు. అసలు శీర్షికే 'మేధావుల మెతకలు' కనుక రెండు పక్షాలను - మేధనూ, మెతకలనూ - ప్రదర్శించడం జరుగుతుంది. వారంతా మహా మేధావులు గనుక, వారి మేధను గురించి, గొప్పతనాన్ని గురించి ఇప్పుడు కొత్తగా చెప్పవలసింది ఏమీ లేదుగనుక అందరూ ఎరిగినదే గనుక, రెండవ పక్షాన్ని గూడ కొంత చెప్పడం జరుగుతున్నది. **"All or None"** (అయితే పూర్తిగా అటు లేకపోతే పూర్తిగా ఇటు) సూత్రం అంటే నాకు మన్నన లేదు. పెద్దవారిలోనైనా లోపాలుండవచ్చని భావిస్తాను.

రసెల్ అంటే నాకు ఎంతో గౌరవం. ఆయన అభిమానిని. వారిని గురించి ప్రపంచానికంతా తెలుసు. అటువంటి వారి 'చీకటి పక్షాన్ని' గురించి రాయడం 'మహా పాప'మంటారు చౌదరిగారు. తన సెక్స్ ఉదంతాలను గురించి ఆయనే స్వయంగా తన స్వీయచరిత్రలో రాసుకొన్నాడు. వాటిని గురించి కల్పితమేమీ లేదు. ఆయనకు లేని పాపం మనకెందుకు? **"Sin is geographical"**

అంటాడాయన ఒకచోట. భారతీయులకు అలా రాసుకోవడం పాపమేమో ఆయన స్వీయ చరిత్రను చూస్తే విషయం ఎవరికైనా అర్థమవుతుంది. మచ్చుకు రెండుమూడు ఉదాహరణలు:

| | |
|---|---|
| 1) 1911 మార్చి 19 తేదీ ఒటోలిన్ మారెల్ తో వ్యవహారం (మిసిమిపుట 9, కాలమ్ 1) | రసెల్ స్వీయచరిత్ర (Unwin Paperback) పుట 212 |
| 2) 1914 హెలెన్ డడ్లీతో (మిసిమి 9, కాలమ్ 2) | రసెల్ స్వీయచరిత్ర పుట 270 (11) |
| 3) కాన్‌స్టన్స్ మాలెసన్‌తో (1916) (మిసిమి పుట 10 కాలమ్ 1) | రసెల్ స్వీయచరిత్ర పుట 249 (11) |
| 4) సిడ్నీ హుక్‌కు సలహా (మిసిమి పుట 11) | Hook P. 208) (as quoted by paul Johnson) |
| 5) ఆత్మకథ నుండి | తల్లి శీలాన్ని శంకించడం |

ఇలాగే రాసిన ప్రతిదీ ఆధార సహితమేగాని ఆధార రహితంగాదు. కాని చౌదరిగారు చూపినరెండు దోషాలు:

1) ''ఆ కోర్టు న్యాయమూర్తి....అభిశంసించి అమెరికానుంచి పంపి వేశాడు''. మిసిమి పుట 6. 'పంపి వేయాలన్నాడు'కు బదులు 'పంపి వేశాడు'' అని పడింది. పంపివేయబడలేదు. ఆయన అనేక సంవత్సరాలు అనేక విశ్వవిద్యాలయాలలో పాఠాలు చెప్పాడు, ఉపన్యాసాలిచ్చాడు. ''పంపివేయా లన్నాడు''కు బదులు ''పంపివేశాడు'' అనే తప్పు దొర్లింది. ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు కావలనుకొన్నవారు "The Bertrand Russell Case" (1941 Newyork). John Deury and Harace M. Kallen చూడవచ్చు. ఈ విషయం రసెల్ స్వీయచరిత్ర పుట 461 Footer Note.

మరో విషయం ఆయనే రాసుకొన్నాడు. "He should be tarred and feathered and driven out of country" అని న్యూయార్క్ సిటీ రిజిస్ట్రారు అన్నాడని రసెల్ అదే పేజీ పాదసూచికలో చెప్పాడు. అంటే ఆయనకు గుండుగొట్టించి, సున్నపు బొట్లుబెట్టి, దేశ బహిష్కారం చేయమన్నాడన్న మాట.

2) రెండవ దోషం "Principia Mathematica... రాశాడు. దీనికై నోబెల్ బహుమానం పొందాడు'' (మిసిమి పుట 5) ఆయనకు 1950లో సాహిత్యానికి నొబెల్ బహుమతి వచ్చిందని Correction ఏప్రిల్ సంచికలో వేయమని సంపాదకునికి రాశాను. ఈలోపే చౌదరిగారు దానిని ఎత్తి చూపారు ధన్యవాదాలు. నోబెల్ బహుమతి క్రింద ఆయనకు వచ్చిన L 11000 లలో L 110000 లు మూడో భార్యకే పోయాయి (విడాకులు) 1960లో Dannish Sonning Prize L 5000 లు (Tax Frce) వచ్చింది. తనకంటే తక్కువ వారైన Eddington, White Head లకు ముందుగా order of Merit వచ్చినందుకు బాధపడ్డా, చివరిలో ఐదవ జార్జిచక్రవర్తి ఆగౌరవాన్ని రసెల్ కు కూడా ఇచ్చాడు.

దొర్లిన రెండు తప్పులు ఆధారంగా వాస్తవాలు చదవకుండానే రాశానని చౌదరిగారు అవడం అంత న్యాయం కాదేమో. రసెల్‌ని, మార్క్స్‌ని పూర్తిగా జొపోశన పట్టానని అహంకరించ లేను.

కాని వినమ్రుడనై ఒక మాట చెబుతాను: ''నా వ్యాసాలకు సరిపోయినంత విషయాన్ని చూసే రాశాను:''

ఒకమాట: ఆమె దగ్గరినుంచి నేర్చిన బైబిల్ సూక్తి "Thow shall not follow multitude to doevil" రసెల్‌కు తన జీవనయానానికి చుక్కానిగా పెట్టుకొన్నాడని చౌదరిగారు రాశారు. కావచ్చు. దీనిని చదివి ఆయన క్రైస్తవావలంబన అనే అపోహ కలిగేట్టుగా ఉంది. కాని ఆయన క్రైస్తవాన్ని అవలంబించ లేదు. "Why I am not a christian" అనే గ్రంథం రాశాడు. ఆమె ప్రభావం ఆయనమీద ఏమీ పడలేదు.

ఇహ బ్రిటీషువారి భావన స్పష్టత, భాష సులభత, సత్య ప్రమాణం విషయాలకొస్తే (చౌదరిగారు చివరిలో రాశారు) ఆ నియమం ఆదరణీయమే. భావస్పష్టత, భాష సులభతలు, రచయిత, విషయం, పాఠకుడు అనే ముగ్గురిపై కొంతమేరకు ఆధారపడి ఉంటాయి. సామాన్య విషయాలు అందరికీ మామూలుగానే అర్థమవుతాయి. విషయం విశిష్టమైనప్పుడు, రచయిత పాఠకుల అభివిన్యాసాలు (Orientations) భిన్నంగా ఉన్నప్పుడు, వారివారి సామాజిక-సాంస్కృతిక నేపథ్యాలు భిన్నమైనప్పుడు బ్రిటీషు వారి సూత్రానికి కొంతమేరకు విఘాతం ఏర్పడుతుంది తప్పదు.

సత్యం అందరికీ శిరోధార్యమే. ఏమైనా చౌదరిగారు శ్రద్ధగా వ్యాసాలు చదివి లోపాలు చూపినందుకు మరొకసారి ధన్యవాదాలు.

– వెంకటేశ్వర రెడ్డి

## Nobel laureate advises medicos

Professor A.F. Huxley of Britain advised the medical students of Delhi on Saturday not to believe in the principle of uniformity in the physiological behaviour of organisms.

Giving a talk on contractility in New Delhi, the Nobel laureate noted that his lifelong experience in scientific research taught him that generalized principles, though apparently very comforting, could mislead and prove damaging. He also pointed out that to believe that viruses are primitive organisms because of their unicellular structure would be a mistake. "Nature has many surprises for us and we have to be very careful", he told his audience.

Professor Huxley has made many revolutionary contributions to the physiological mechanism underlying muscle contraction for which he has been honoured the world over.

# నపుంసకత్వం మానసికమా? శారీరకమా?

– అన్వేషి

నపుంసకత్వం అన్ని జబ్బుల లాంటిది కాదు. ఎందుకంటే దానితో బాధపడేవారు. అసలు ఆ జబ్బు కంటే, దానివలన జనించే మానసిక వేదనతో ముందు కుంగిపోతారు. దీనికి కారణం ముఖ్యంగా మన సమాజం 'మగ పటిమ'కు 'పౌరుష'నికి పట్టం గట్ట డమే. అందుకని నపుంసకత్వానికి ఇతర జబ్బులకు లేని అదనపు పరిమాణం ఉంది. ఇది లైంగిక సామర్థ్యానికి సంబంధించింది. కావడంతో, లైంగిక సమస్యలు బయటికి చెప్పుకోలేనివి కావడంతో, నపుంసకత్వం జటిల సమస్య అయిపోయింది. బయటికి చెప్పుకోవడం లజ్జ, అవమానాలను ఆహ్వా నించడమే అవుతుంది. కనుక దానిని దాస్తారు. అందువలన మనదేశంలాంటి దేశాలలో దీనికి సంబంధించిన గణాంక వివరాలు లేవు. ఒక్క అమెరికాలోనే కోటి మంది నపుంసకత్వంతో బాధపడుతు న్నారు. ఇది బయటపడిన సంఖ్య. బయట పడని వారు ఎంత మందో.

ఈ జబ్బును ఒకప్పుడు శారీరకమని భావించారు. ఆ తరువాత ఈ మధ్య వరకు మానసికమని భావించారు. అంతా ''బుర్ర''లోనే ఉంది అన్నారు. అయితే తులాదండం మళ్ళీ ఆవైపుకే మొగ్గింది. ఇప్పుడు దానిని శారీరకమే అని భావి స్తున్నా, కనీసం 25% నపుంసక రోగుల విషయంలో మానసికమే అంటున్నారు. వీటిలో చాలా మేరకు వైద్యోపచారం ద్వారా నయం చేయవచ్చంటున్నారు. కొత్తకొత్త మందులు వచ్చాయి. కొత్త కొత్త శస్త్రచికి త్సలు వచ్చాయి. సహాయక పరికరాలు వచ్చాయి. నపుంసకత్వం ఇప్పుడంత పెద్ద సమస్య కాదు. నిరాశ చెందవలసిన పని లేదు. నిండుగా లైంగిక జీవితాన్ని అనుభ వించవచ్చు.

నపుంసకత్వం శిశ్న లేపనానికి సంబం ధించింది. శిశ్నం లేవకపోవడమే నపుంస కత్వం. శిశ్నం లేవడానికి రక్తం శిశ్నంలోకి జోరుగా ప్రవహించాలి. ప్రవహించి లోనికి ప్రవేశించిన రక్తం వెనువెంటనే తిరిగి శిశ్నం నుంచి బయటికి పోరాదు. కనుక నపుంసక త్వాన్ని నయం చేయాలంటే శిశ్నంలోకి రక్తాన్ని బాగా రప్పించాలి. వచ్చిన రక్తాన్ని బయటికి పోకుండా చూడాలి. దీనికి ఉపా యాలను వెదకాలి. రక్తం శిశ్నంలోకి రాకుండా అడ్డుకొనేవి ఏవో వాటిని కను గొని, ఆ అడ్డంకులను అధిగమించాలి. ఆ తరువాత శిశ్నంలోకి వచ్చిన రక్తాన్ని ఎక్కువ సేపు నిలవఉంచే ఉపాయాలను అన్వేషించాలి. సరిగా ఇదే బాటలో ఈనాటి పరిశోధకులు తమ తమ పరిశోధ నలను కొనసాగిస్తున్నారు. చాలా వరకు కృతకృత్యులయ్యారు కూడా.

శిశ్న లేపనానికి మంచి నాడీ, రక్తప్రస రణ వ్యవస్థలుండాలి. పురుషుడు లైంగి

కంగా ఉద్రిక్తుడైనప్పుడు, ఒక రసాయనిక చర్య జరుగుతుంది. ఈ రసాయనిక చర్య శిశ్నానికి ఇరువైపుల ఉన్న రెండు స్పాంజి కండరాల కట్టలను సంకోచ వ్యాకోచాలకు గురిచేస్తుంది. ఈ స్పాంజి కండరాల కట్టలు శలాక ఆకృతిలో ఉంటాయి. ఈ స్పాంజి కండరాలలోని గదులు లోపలికి వచ్చిన రక్తంతో నిండి వ్యాకోచం చెంది, రక్తాన్ని వెలుపలికి తీసుకుపోయే సిరలను మూసివేస్తాయి. ఈ విధంగా జరగడం వలన శిశ్నం గట్టిపడి, పైకి లేస్తుంది. అయితే ఈ ప్రక్రియను కొంత మంది విషయంలో కొన్ని సందర్భాలలో మానసిక భయ భీతులు మొదలైన ఉద్వేగాలు తలక్రిందులు చేసే మాట నిజమే అయినా, లేపనానికి సంబంధించిన చిక్కులలో అధిక భాగం శారీరకాలే. ఏదైన దెబ్బ తగిలితే యువకుడైనా నపుంసకుడు కావచ్చు. నపుంసకులలో అధిక సంఖ్యాకులు అర్ధశతం దాటిన వారే. వీరి విషయంలో ముఖ్య కారణాలు దురలవాట్లు, రోగాలు.

దురలవాట్లలో ముఖ్యమైనవి సిగరెట్లు, త్రాగుడు. త్రాగుడు నరాలను నిర్వీర్యం చేస్తుంది. సిగరెట్లు, శిశ్నానికిరుప్రక్కల ఉన్న శలాకాకృతి స్పాంజి కండరాల సాగే గుణాన్ని పోగొడతాయి. మరి సాగే గుణం కోల్పోయే శిశ్నంలోకి రక్తం వచ్చే అవకాశం ఉండదు గదా. మధుమేహం, రక్తపోటు, ధమనులు బండపారడం లాంటి రోగాలు, ఈ రోగాలకు వాడే మందులు లేపన శక్తిమీద ఎంతో ప్రభావాన్ని చూపుతాయి.

ఆ మధ్య వరకు ఈ నపుంసకత్వానికి పెద్దగా చికిత్స అంటూ ఏమీ లేదు. అధునాతన పరిశోధకులు ఇప్పుడు కొన్ని నూతన శస్త్ర చికిత్సల ద్వారా, మందుల ద్వారా ఈ రోగాన్ని కుదురుస్తున్నారు.

ఇటీవలి వరకు శిశ్నంలోకి కొన్ని పరికరాలను ప్రవేశపెట్టి శిశ్న లేపనాన్ని సాధించే వారు. కాని ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు అలా శిశ్నంలోకి పరికరాలను చొప్పించడమనేది, ఏ చికిత్స సాధ్యం కానప్పుడు చేయవలసిన 'అంతిమ కార్య'మంటున్నారు.

ఈనాడు పాపవేరిన్ (Papaverine), ఫాంటొలమైన్ (Phantolamine) అనే మందులను శరీరంలోకి ఎక్కిస్తున్నారు. ఇవి శిశ్న కండరాలను ముడుచుకుపోకుండా ఉంచి, రక్తాన్ని శిశ్నంలోకి రావడానికి వీలు కల్పిస్తున్నాయి. ఒక మోతాదు మందు రెండు గంటలపాటు లేపన సామర్థ్యాన్ని ఇస్తుంది. నెలకు పదిసార్లకంటె ఎక్కువ సార్లు వీటిని వాడరాదు. అలాగైతే చర్మంపై గాయం ఏర్పడి, గట్టిపడి కాయ కాచి పోతుంది. అప్పుడప్పుడు దీనివల్ల లేపనం 4 గంటలు నిలబడిపోయే ప్రమాదం ఉంది. అలాంటప్పుడు దీనికి విరుగుడు చేయించుకోవాలి. దాదాపు పదేళ్ళు నపుంసకులుగా ఉండిపోయిన వారికి గూడ ఈ ఇంజెక్షన్లు పనిచేశాయి.

పరిశోధకులు తయారుచేసిన ఒక పరికరం శూన్యకారకం. దీనితో లేపనాన్ని సాధించవచ్చు. ఇది ఒక రబ్బరు ట్యూబు. దీనిని శిశ్నానికి తొడిగి, ఒక పంపును దానికి అమర్చి, గాలిని బయటికి తీసివేస్తారు. ఫలితంగా శూన్యం ఏర్పడుతుంది. ఈ శూన్యం కారణంగా శిశ్నం రక్తాన్ని

లాక్కొంటుంది. ఫలితంగా శిశ్నం లేచి గట్టిపడుతుంది. అప్పుడు రబ్బరు బ్యాండ్లను శిశ్నం మొదలుకు బిగిస్తారు. దీనితో రక్తం తిరిగి పోకుండ నిలవరింపబడుతుంది. ఈ రబ్బరు బ్యాండ్లను దాదాపు అర్థగంట సేపు నిరపాయకరంగా ఉంచవచ్చు. ఈ రకం ప్రయోగాన్ని ఆరు సంవత్సరాలపాటు, మూడు వందల ఏబైమందిపై అమలు జరిపి పరిశీలించారు. 80% సత్ఫలితాలు వచ్చాయి. ప్రొస్టేట్ గ్రంథి శస్త్ర చికిత్సతో నపుంసకుడైన ఒకనికి 10 సంవత్సరాల తరువాత దీనిని ఉపయోగించగా అతడు, అతడి భార్య సంతోషించారు.

మరో రకం చికిత్స రక్త ప్రసరణాన్ని పునరుద్ధరించడం. శిశ్నానికి రక్తాన్ని మోసుకొచ్చే ధమనులు గట్టిపడిపోయినప్పుడు నపుంసకత్వం ఏర్పడవచ్చు. అలాంటి సందర్భాలలో కొన్నిసార్లు రక్త ప్రసరణాన్ని శస్త్రచికిత్స ద్వారా పునరుద్ధరించవచ్చు. ఇందులో ఒక రకం శస్త్ర చికిత్సలో, రక్తనాళాన్ని తెరిచి, దానిని శుభ్రంగా గీకి వేయడం. మరో పద్ధతిలో గుండె జబ్బులకు ఆపరేషను ద్వారా రక్త గొట్టాలను వెడల్పుచేసే చికిత్సా విధానము (బైపాస్) ద్వారా శిశ్నానికి రక్తం వచ్చే మార్గాలను మలచవచ్చు. అయితే ఈ శస్త్ర చికిత్సలు అంతగా పాపులర్ కాలేదు. ఎందుకంటే శిశ్నానికి రక్తాన్ని మోసుకొచ్చే ధమనులు అతి పెళుసు. అదీకాక శిశ్నానికి రక్తం ఆకస్మికంగా ఉరకలు పరుగులు తీయవలసివుంటుంది. పై ఆపరేషన్లు హైద్రాబాదులో కూడా చేస్తున్నట్టు మీరు దినపత్రికలలో చదివే వుంటారు–

రక్తనాళాలను శుభ్రంచేసే మరో ఉపాయం ఉంది. దీనిని బెలూన్ యాంజియోప్లాస్టీ అంటారు. ఈ చికిత్సలో, గాలి తీసిన బెలూన్‌ను మూసుకుపోయిన రక్త నాళం లోకి ఎక్కిస్తారు. ఆ తరువాత బెలూన్‌లోకి గాలిని ఎక్కిస్తారు. అప్పుడు బెలూన్ ఉబ్బి నాళం గోడలను నొక్కి వెడల్పు చేస్తుంది. వెడల్పయిన నాళంలోకి రక్తం సర సర ప్రవహిస్తుంది. శిశ్నం గట్టిపడి లేస్తుంది.

మరో సందర్భంలో చికిత్స, శిశ్నంలో ప్రవేశించిన రక్తాన్ని మరలి పోకుండ నిలువరించడం. రక్తం శిశ్నంలో నిలవ ఉంటేనే లేపనం నిలబడుతుంది. మరి శిశ్నంలోకి ప్రవేశించిన రక్తాన్ని అక్కడే కొంతసేపు ఉంచాలంటే ఏమి చెయ్యాలి. శిశ్న సిరలను మూసి వెయ్యాలి. అలా మూసి వేస్తే రక్తం మరలిపోకుండ నిలబడుతుంది. శిశ్నం లేపన స్థితిలో ఉంటుంది. ఈ సిరలని శస్త్రచికిత్స ద్వారా బంధిస్తారు.

మరి ఇటువంటి చికిత్సా విధానాలలో కొన్ని చిక్కులు లేకపోలేదు. ఈ పద్ధతులలో సహజత్వం, అయత్నంగా సిద్ధించే మహదానందం ఉండవు. అందుకని పరిశోధనలు సాగిస్తున్నారు. సంక్లిష్ట పరిశోధనలు నిర్వహిస్తున్నారు. క్రమగతి కారక (Pacemaker) యంత్రాలను నరాలను ఉత్తేజ పరచడానికి వినియోగిస్తున్నారు. వీరి లక్ష్యం సహజ శిశ్న లేపనాన్ని సాధించడం. త్వరలో పరిశోధకులు విజయం సాధిస్తారని ఆశిద్దాం. ★

## చరిత్రహీనులు/

# శాంతిదేవి

భారత స్వాతంత్ర్య పోరాటంలో చాలామంది విదేశాలకు వెళ్ళి వివిధ తీరులలో కృషి చేశారు. కాని ఇండియాకు రాకుండానే, భారత విప్లవ పోరాట కృషిలో భాగం పంచుకున్నవారు తక్కువ. అందునా ఒక అమెరికా యువతి పాల్గొనడం విచిత్ర విశేషం. చరిత్రలో ఎంతో పాత్ర వహించిన స్త్రీ ఎలా అశ్రద్ధకు గురైందో గమనిస్తే ఆశ్చర్యం వేస్తుంది!

అమెరికాలో పుట్టి పెరిగి చదువుకున్న ఎవిలిన్ ట్రెంట్ అనే ఆమె చారిత్రక పాత్ర గురించిన సత్యాలు కొన్ని గమనిద్దాం. మన దేశంలో ఈ శతాబ్దపు తొలి పోరాటకారులకు ఆమె "శాంతిదేవి"గా పరిచయమైంది. ఆ పేరుతోనే ఆమె రచనలు చేసింది.

అమెరికా పశ్చిమ తీరాన కాలిఫోర్నియా రాష్ట్రంలోని ఆబర్న్‌లో ఛార్లస్ ట్రెంట్ దంపతులకు 8వ ఆఖరు సంతానంగా 1892లో ఎవిలిన్ పుట్టింది. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో పట్టభద్రురాలుగా ఇంగ్లీషు సాహిత్యం అధ్యయనం చేసింది.

యూదుల పట్ల అమెరికన్లు విశ్వవిద్యాలయ హాస్టల్‌లో విచక్షణ చూపడం, నీగ్రోలను చిన్న చూపు చూడడం ఎవిలిన్‌కు నచ్చలేదు. వారిపట్ల సానుభూతిగా తాను హాస్టల్‌లో వుండక, తన స్వతంత్ర సోషలిస్టు ధోరణి కనబరచింది. ఇది 1911-15 మధ్య సంఘటన. అమెరికా అధ్యక్ష స్థానానికి 1912లో జరిగిన ఎన్నికలలో యూజిన్ విక్టర్ డబ్ పక్షాన ఎవిలిన్ ప్రచారం చేసింది. అతడు వుడ్రో విల్సన్‌పై ఓడిపోయి కేవలం 9 లక్షల వోట్లు తెచ్చుకోగలిగాడు. ఆనాటి అమెరికా సమాజపు లోటుపాట్లను ఎండగట్టిన అప్టన్ సింక్లర్, షెర్వుడ్ ఆండర్సన్, లింకన్ స్టీఫెన్స్, ఫ్రాంక్ నోరిస్ రచనలు ఎవిలిన్‌కు ప్రేరణ యిచ్చాయి. మాసెస్, న్యూరివ్యూ, అప్పీల్ టు రీజన్ అనే రాడికల్ పత్రికలు ఎవిలిన్‌ను ఆకర్షించాయి.

మొదటి ప్రపంచ యుద్ధం ముమ్మరంగా సాగుతుండగా ఎం.ఎన్. రాయ్ క్రైస్తవ ఫాదరీ వేషంలో అమెరికా చేరుకున్నారు. జర్మనీ ఆయుధాలు సేకరించి ఇండియాలో బ్రిటిష్ వారిని తరిమేయడానికి చేసే ప్రయత్నంలో రాయ్ అక్కడ తేలాడు.

శాన్‌ఫ్రాన్‌సిస్కోలో 1916 జూన్ 15న ఓడ దిగిన నరేంద్రనాథ్ [అప్పటికి ఎం.ఎన్. రాయ్‌గా మారలేదు] పత్రికల దృష్టిని ఆకర్షించాడు. ఒక భారతీయ అజ్ఞాతవ్యక్తి జర్మనీ గూఢచారిగా వచ్చాడా అంటూ శాన్‌ఫ్రాన్‌సిస్కో క్రానికల్ పత్రిక పతాక శీర్షికలు పెట్టింది. అది చూచిన రాయ్ తక్షణం పాలో ఆల్టోకు చేరి స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో వున్న భారతీయుడు ధనగోపాల్ ముఖర్జీ వద్దకు వెళ్ళారు. ధనగోపాల్ దంపతులు రాయ్‌ను ఆదరించి, పేరు మార్చుకోమని సలహా యిచ్చి, నరేంద్రనాథ్‌ను మానవేంద్రనాథ్‌గా రూపొందించారు. అప్పటి నుండీ ఎం.ఎన్. రాయ్ అనే పేరు స్థిరపడింది. అంతకుముందు 16 ఏళ్ళ క్రితం నరేంద్రనాథ్ అనే సుప్రసిద్ధుడు వివేకానందగా మారి అమెరికాలో పర్యటించగా, బెంగాల్ నుండి వచ్చిన మరో విప్లవ జాతీయవాది నరేంద్రనాథ్‌ను మానవేంద్రగా మార్చి, కృషి చేశాడు!

ధనగోపాల్ స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీలో వుంటుండేవాడు. ఆయన సోదరుడు జాదూగోపాల్ ముఖర్జీ అప్పటికే ఇండియాలో రాయ్‌తో కలిసి తీవ్రవాద స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటున్నాడు. ఎం.ఎన్. రాయ్ యూనివర్శిటీలో వున్న ఎవిలిన్‌కు ధనగోపాల్ దంపతులు పరిచయం చేశారు. గడ్డంతో వచ్చిన 29 సంవత్సరాల యువకుడు, ఆజానుబాహుడు "అడవిలో నుంచి అప్పుడే వస్తున్న దేవదూత వలె వున్నాడని" ఎవిలిన్ వ్యాఖ్యానించింది.

తొలి చూపులోనే రాయ్ పట్ల ఎవిలిన్ ఆకర్షితురాలైంది. ఇరువురూ సన్నిహితులయ్యారు. ఎవిలిన్ తన తల్లిదండ్రులకు రాయ్‌ను పరిచయం చేసింది. ఇంట్లో "బామ్" అని ముద్దుగా ఎవిలిన్‌ను పిలిచేవారు. ఒక తెల్ల యువతి ఒక భారతీయుణ్ణి ప్రేమించడం ఎవిలిన్ తల్లిదండ్రులకు నచ్చలేదు. తల్లి అంతగా తన వ్యతిరేకత వ్యక్తం చేయకపోయినా, తండ్రి ఛార్లస్ తీవ్రంగా నిరసించాడు. అతడు

బంగారు గనుల్లో పనిచేస్తుండేవారు. ఎవిలిన్ మాత్రం తన పట్టుదల వీడలేదు. రాయ్‌ను గాఢంగా ప్రేమించింది.

## లజపతిరాయ్‌తో...

ఎం.ఎన్. రాయ్, ఎవిలిన్‌లు న్యూయార్క్ చేరుకున్నారు. అక్కడ అప్పటికే భారత విప్లవకారులు కొందరున్నారు. చంద్రకాంత చక్రవర్తి అనే విప్లవకారుడు రాయ్‌కు అంతగా తోడ్పడకపోయినా, లాలలజపతిరాయ్ మాత్రం రాయ్ దంపతులను ఆహ్వానించి, ఆదరించడమే గాక, ఎవిలిన్‌కు తన వద్ద పని కూడా కల్పించాడు. ఆ విధంగా కష్టాల్లో వున్న వారికి ఆర్థికంగా తోడ్పడిన లజపతిరాయ్ వారి ప్రవర్తనను మెచ్చుకున్నాడు. ఎం.ఎన్. రాయ్ రసగుల్లాల వంటి వంటకాలు చేసి పెడితే, మళ్ళీ భారతీయ పదార్థాలు తినే అవకాశం చూచి, లజపతి చిన్న పిల్లవాడి వలె ఆనందించాడు. అయితే లజపతిరాయ్ జాతీయ ధోరణిలో కొన్ని లోపాలున్నట్లు ఎం.ఎన్. రాయ్ గమనించాడు. న్యూయార్క్ పబ్లిక్ లైబ్రరీలో సోషలిస్టు సాహిత్యం చదవడం ఆరంభించిన రాయ్‌లో అభిప్రాయాలు మారుతూ పోయాయి. ఎవిలిన్ సాంగత్యంలో రాయ్ పాశ్చాత్య సంగీతాన్ని అభినందించసాగాడు. గ్రీనిచ్ అనే ప్రాంతానికి రాయ్‌ను తీసుకెళ్ళి కొందరు సోషలిస్ట్ రాడికల్స్‌ను ఎవిలిన్ పరిచయం చేసింది.

న్యూయార్క్‌లో రాయ్ - ఎవిలిన్‌లు సుఖంగా లేరు. ఎవిలిన్ సోదరుడు అక్కడ వున్నా అతడు పెడముఖం పెట్టాడు. అప్పటికే ఎవిలిన్ తండ్రి పోలీసుకు ఫిర్యాదు యిస్తూ, తన చిన్న కుమార్తెను ఎం.ఎన్. రాయ్ లేవదీసుకపోయాడనే అర్థం వచ్చేట్లు చేశాడు. కాని ఎవిలిన్ అప్పటికే మేజర్ కావడంతో తండ్రి ఫిర్యాదుకు అర్థం లేకుండాపోయింది. ఇలాంటి గొడవ రాకుండా వుండాలని, ప్రేమించుకున్నవారు న్యూయార్క్‌లో పెళ్ళి చేసుకున్నారు.

జర్మనీ ఆయుధాలు సేకరించి బ్రిటిష్ వారిపై ఇండియాలో పోరాడాలని రాయ్ ప్రయత్నిస్తున్నట్లు ఎవిలిన్‌గూఢచారులకు తెలిసింది. బ్రిటిష్ గూఢచారులు వెంటబడుతూనే వున్నారు. అంతవరకు తటస్థంగా వున్న అమెరికా మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నది [1917 ఏప్రిల్] అంతటితో జర్మనీ అనుకూలురలను ఎం.ఎన్. రాయ్‌తో సహా అరెస్టు చేశారు. రాయ్‌పై తగిన సాక్ష్యాధారాలు లభించక, బెయిల్‌పై విడుదల చేశారు. రాయ్ దంపతులు రైలులో రహస్యంగా పొరుగు దేశమైన మెక్సికో చేరుకున్నారు.

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు డేవిడ్ స్టార్ జోర్డాన్ రాయ్‌కు ఒక పరిచయ లేఖ యిచ్చాడు. మెక్సికోలో ఒక రాష్ట్రానికి గవర్నర్‌గా వున్న సాల్వడార్ అల్వారాడోను ఉద్దేశించిన ఆ లేఖ రాయ్ దంపతులకు ఎంతగానో తోడ్పడింది. మెక్సికోలో విప్లవం అట్టుడికిపోతున్న రోజుల్లో రాయ్ దంపతులు రెండేళ్ళపాటు అందులో పాల్గొన్నారు. మెక్సికోలో రష్యా వెలుపల ప్రపంచంలోనే తొలి కమ్యూనిస్టు పార్టీని స్థాపించి చరిత్రకెక్కారు. అంతేగాదు, లెనిన్ దృష్టి ఆకర్షించారు. అప్పటికే బరోడిన్ వచ్చి రాయ్ దంపతులను కమ్యూనిస్టు భావాలతో మార్చేశాడు. మాస్కోలో జరుగనున్న ద్వితీయ ప్రపంచ కమ్యూనిస్టు సమావేశాలకు రావలసిందిగా లెనిన్ ఆహ్వానించగా, రాయ్ దంపతులు వెళ్ళారు. యూరోప్‌లో వివిధ దేశాల మీదుగా రష్యా వెళ్ళడానికి రాయ్ దంపతులు రాబర్టో అలెనీ విల్లొగార్షియా అనే మారుపేర్లతో పాస్‌పోర్టులపై పయనించారు. అదొక చరిత్ర మలుపు.

## రష్యాలో...

మాస్కోలో 1920లో జరిగిన చారిత్రక 2వ ప్రపంచ కాంగ్రెస్‌లో భారతదేశ ప్రతినిధిగా పాల్గొన్నది ఎం.ఎన్. రాయ్ కాదు. ఎవిలిన్‌కు ఆ ఖ్యాతి దక్కింది! ఎం.ఎన్. రాయ్ మెక్సికో ప్రతినిధిగా వున్నాడు. ఎవిలిన్ మేధస్సును కమ్యూనిస్టు ప్రపంచం అలా గుర్తించింది. ఆ సమావేశాలలో చరిత్ర సృష్టించిన రాయ్, డీకాలనైజేషన్ సిద్ధాంతాన్ని లెనిన్‌కు ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించగా, కొన్ని సవరణలతో సమావేశం వాటిని ఆమోదించింది.

రాయ్, ఎవిలిన్‌లు తాష్కెంట్ చేరుకొని అతికష్టంతో భారత కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. ఇది 1920 అక్టోబర్ 17 నాటి చారిత్రక విశేషం. అందులో వ్యవస్థాపక సభ్యురాలిగా ఎవిలిన్ వున్నది. ఎం.ఎన్. రాయ్ కార్యదర్శి. ఖిలాఫత్ ఉద్యమ సందర్భంగా ఇండియా నుండి టర్కీ వెడుతున్న ముజహిర్లను కొందరిని తాష్కెంట్‌కు తీసుకువచ్చి,

రాయ్ దంపతులు శిక్షణ యిచ్చి, కమ్యూనిస్టులుగా మార్చారు. ఇది బ్రిటీష్ వారి దృష్టిని ఆకర్షించగా, రష్యాపై ఒత్తిడి తెచ్చి, తాష్కెంట్ కమ్యూనిస్టు కేంద్రాన్ని మూసేయించే వరకూ నిద్రపోలేదు.

రాయ్, ఎవిలిన్‌లు అంతటితో తమ కేంద్రాన్ని మాస్కోకు మార్చారు. తూర్పు దేశాల నుండి వచ్చే విప్లవకారుల నిమిత్తం ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించి, నాలుగేళ్ళపాటు శిక్షణ యిచ్చారు. అందులో వియత్నాం విప్లవ నాయకుడు హోచిమిన్ కూడా వున్నాడు.

భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ శాఖల్ని స్థాపించడానికి రాయ్ దంపతులు విపరీత ప్రయత్నాలు చేశారు. రష్యా నుండి, ఇంగ్లండ్ నుండి మనుమల్ని పంపారు. రష్యా నుండి యూరోప్ నుండి ఓడల్లో పత్రికలు, పుస్తకాలు, కరపత్రాలు, డబ్బు పంపారు. శాంతిదేవి పేరు పెట్టుకొని ఎవిలిన్ పుంఖానుపుంఖాలుగా వ్యాసాలు రాసింది. గాంధీని విశ్లేషిస్తూ రెండు పెద్ద వ్యాసాలు వాన్‌గార్డ్ పత్రికలో రాసింది. ఇంప్రెకార్, వాన్‌గార్డ్, అడ్వాన్స్‌గార్డ్ పేరిట పత్రికలు పెట్టి, యూరోప్‌లో వివిధ నగరాల నుండి వీటిని నడుపుతూ ఇండియాకు పంపేవారు. రాయ్ పర్యటనలు చేయవలసి వుండగా, పత్రికలు నకాలంలో రావడానికి ఎవిలిన్ తిప్పలు పడింది.

ఇండియాకు చేరిన వాటిలో కొన్ని బ్రిటీష్ గూఢచారుల బారి పడగా, మరి కొన్ని పత్రికలు, సాహిత్యం, డబ్బు భారత విప్లవకారులకు చేరాయి. ఇండియాలో తొలి కమ్యూనిస్టులుగా మారిన వారంతా ఎవిలిన్, రాయ్ రచనలు చదివి ప్రేరేపితులయ్యారు. రాయ్‌ను యూరోప్‌లో ఒక్కొక్క దేశం బహిష్కరిస్తుంటే, ఎవిలిన్ ఎలాగో పత్రికలను నిర్వహిస్తుండేది. ఫ్రాన్స్‌లో భారతీయుల నిమిత్తం ఏర్పడిన సంఘంలో ఎవిలిన్ చేరి కృషి చేసింది. ఫ్రాన్స్ నుండి రాయ్‌ను బహిష్కరించగా, ఈ ఉత్తరువు రద్దు చేయించడానికి ఎవిలిన్ విఫల ప్రయత్నం చేసింది.

జర్మనీలో ఎవిలిన్‌కు సుప్రసిద్ధ చిత్రకారుడు కేత్ కోల్‌విట్జ్, లూయీ ఫెయినా దంపతులు సన్నిహితులయ్యారు. వీరేంద్రనాధ్ ఛటోపాధ్యాయ మాత్రం రాయ్ దంపతులకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తుండేవాడు. అగ్నిస్ స్మెడ్లీ కొన్నాళ్ళు వీరేంద్రనాధ్ భార్యగా వుంటూ ఎవిలిన్‌పై దుష్ప్రచారం చేసింది.

కాని ఇవేవీ ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలో పప్పులుడికించలేదు.

1926 చివరలో రాయ్ చైనా వెళ్ళారు. ఎవిలిన్ అమెరికా వెళ్ళిపోయింది. అంతే వీరిరువురూ మళ్ళీ కలుసుకోలేదు. ఎవిలిన్ ఎందుకు వెళ్ళిపోయిందో, భార్యాభర్తలుగా ఎందుకు విడిపోయారో తెలియదు. ఆమెను గురించి తన స్మృతులలో రాయ్ ప్రస్తావించలేదు. ఇది చాలా అన్యాయంగా విజ్ఞులు భావించారు.

అమెరికా వెళ్ళిన ఎవిలిన్ 1927 నుండి శాన్‌ఫ్రాన్‌సిస్కో క్రానికల్‌లో వ్యాసాలు వరుసగా రాసింది. కాని కొన్నాళ్ళకు ఆమె తీవ్ర భావాలతో ఎడిటర్ విభేదించగా, అందులో మానేసింది. రాయ్ రహస్యంగా 1930లో ఇండియాకు వచ్చి అరెస్టు కాగా, ఇందుకు అమెరికాలో ఐన్‌స్టీన్, బార్బూస్‌లు నిరసన వ్యక్తం చేశారు. ఎవిలిన్ కూడా యీ నిరసనలో పాల్గొని రివల్యూషనరీ ఏజ్ అనే న్యూయార్క్ పత్రికలో 1931లో రాసింది. కాన్పూరు జైలులో వుండగా రాయ్ ఆమెకు ఉత్తరం రాసినట్లు ఎవిలిన్ ప్రస్తావనలో వుంది.

ఎం.ఎన్. రాయ్ 1938లో ఎలెన్ అనే జర్మన్‌ను పెళ్ళి చేసుకున్నాడు. ఆ తరువాతనే, అంతవరకూ వేచి ఉన్న ఎవిలిన్, 1940లో డెవిట్‌ను పెళ్ళి చేసుకున్నది. 1949లో డెవిట్ చనిపోయాడు. 1955లో రాయ్ చనిపోయినప్పుడు సంతాప సందేశాన్ని రాడికల్ కమ్యూనిస్టు పత్రికలో [కలకత్తా] ఎవిలిన్ ప్రచురించింది. రిచర్డ్ పార్క్, శిబ్‌నారాయణ రే అనే రాయ్ అభిమానులు ఎవిలిన్‌ను కలుసుకున్నారు. ఎలెన్ ఒక పరిచయ లేఖను శిబ్ నారాయణ రేకు యిచ్చి పంపింది. ఎవిలిన్ వారితో తన అనుభవాలను అతిపరిమితంగానే చెప్పింది.

1970లో ఎవిలిన్ చనిపోయింది. ఆమె దినచర్య [డైరీలు] ఇతర రచనలు, అనుభవాలు, జ్ఞాపకాలు వున్నాయో లేదో తెలియదు. అవి లభిస్తే చరిత్రలో చాలా అంశాలు తెలుస్తాయి.

ఇండియాలో అడుగుపెట్టకుండా భారత స్వాతంత్ర్య విప్లవపోరాటానికి దోహదం చేసిన ఎవిలిన్ పై ఎంతో పరిశోధన జరగాల్సి ఉంది.

— డాక్టర్ ఎన్. ఇన్నయ్య

# హేతువాదం-మానవ వాదం

**- రావిపూడి వెంకటాద్రి**

(గత సంచిక తరువాయి) దయాదాక్షిణ్యాది మానవతా లక్షణాలున్నట్లు కన్పించే వాడు జాతి, మత, వర్గ, కుల, ముఠా సంస్కృతులకు సంబంధించిన వాడైతే, స్వవర్గీయుల యెడ దయ, ప్రేమాదులు, పరవర్గీయుల యెడ క్రౌర్య, ద్వేషాదులు ప్రకటించే ప్రమాదం వుంది. అందుకు ఉదాహరణలు మానవ చరిత్రలో చాలా కన్పిస్తాయి. దయా దాక్షిణ్యాల గురించి అన్ని మతాలూ, కథలు చెపుతాయి. స్వమతస్థులపట్ల వారు ఎంత దయ చూపుతారో, పరమతస్థుల యెడ అంత క్రౌర్యాన్ని వారు ప్రదర్శిస్తారు. ఇస్లాం-క్రైస్తవ, షియా-సున్నీ , కాథలిక్-ప్రొటెస్టాంట్, హిందూ -ముస్లిం, శైవ-వైష్ణవ వర్గాల మధ్య చరిత్రలో జరిగిన మత యుద్ధాలు, కలహాలు ఇందుకు నిదర్శనం. ఇతరత్రా ఎంతో దయార్ద్రంగా ప్రవర్తించే కులపెద్దలు కుల కట్టుబాట్లను, సంప్రదాయాలను వ్యతిరేకించే వారిపట్ల ఎంత క్రూరంగా ప్రవర్తిస్తారో చెప్పలేము.

అంతెందుకు? ప్రేమ, కరుణ, సర్వ భూత ఏకాత్మతవంటి పదాలను అనర్గళంగా వుపయోగించే హిందూ అగ్రవర్ణాల వారు 'అస్పృశ్యులను' అంత నీచంగా చూడడం వారి బోధలకు అనుగుణంగా వున్నదనుకుందామా? వేదం విన్న శూద్రుడి చెవిలో సీసం కరిగించి పోయాలన్న స్మృతి వాక్యాలను సమర్థించిన అద్వైతి శంకరుణ్ణి ఏమనుకుందాం? అందువల్ల, ఆచార బలంతో చెప్పే మాటలు ప్రధానం కాదు. ఆ చెప్పే వారికి మనిషి, మానవత అనేది ఏ మేరకు అర్థమైనాయనేది ముఖ్యం. మనిషే అర్థం కానపుడు మనిషిలో అజ్ఞేయమైన, అనిర్వచనీయమైన మహత్తు ఏదో వుందనుకున్నపుడు, మానవవాదాన్ని గురించి మాట్లాడడానికి చోటుండదు.

ఈనాడు మానవవాదం గురించి మాట్లాడుతున్నామంటే, అది హేతువాద వ్యాప్తివల్లనే సాధ్యమైంది. ఎందుకంటే, హేతుబద్ధంగా ఆలోచిస్తున్నామంటే, మాట్లాడుతున్నామంటే, ప్రవర్తిస్తున్నామంటే, మత భావాలకు విరుద్ధంగా మత శాసనాలకు వ్యతిరేకంగా, స్వతంత్రంగా వ్యవహరిస్తున్నామనే అర్థం. అంటే, మానవత్వ సారాన్ని చలాయించుకుంటున్నామనే భావం. కాబట్టి, మనం మానవవాదంలో అడుగిడినట్లే లెక్క. వివేకాన్ని చలాయించుకోగల స్వేచ్ఛ మానవ లక్షణాలన్నింటిలోనూ ఉత్తమమైనది.

మానవుడికి సంబంధించిన వ్యవహారాలన్నిటిలోనూ మానవుణ్ణే కేంద్రంగా పరిగణించేది మానవవాదం. ఏదో ఒక జాతికో, మతానికో, వర్గానికో, కులానికో చెందిన వాణ్ణిగా మానవుణ్ణి అది చూడదు. ఏనాటి మానవుడి కోసమో, ఏనాటి ప్రవక్తలో గీచిన గీతలకు అది పరిమితం కాదు. ఏ రంగంలోనూ, ఏ స్థితిలోనూ మానవ హుందాతనానికి భంగం కల్గించే నియంతృత్వాన్ని అవలంబించదు, అభిమానించదు. మానవ సంబంధాలు ఎలావుంటే సమతాభావం, సామాజిక న్యాయం వృద్ధి చెందుతాయి

అనేది దాని నైతిక విధానానికి మార్గం. ఈ లోకంలో మనిషికేమి కావాలి, ఎలా సుఖశాంతులతో మనిషి మనగల్గుతాడు అనేవే దానికి ప్రధానం కాని, పరలోకం, పరతత్వం, పారమాత్మికత, పారమార్థికత దానికి సంబంధించినవి కావు. మానవవాదానికి మానవుడే ప్రధానం, మిగతావన్నీ ద్వితీయం. అతను చేసే పనులన్నింటికీ బాధ్యతను అతనే స్వీకరిస్తాడు. అంటే, ఒకరిపై తాను అధికారాన్ని వహించడు. తనపై మరొకరి అధికారాన్ని సహించడు. తన విషయం తనకు తెలుసు కాబట్టి, మానవవాదికి తన పరిమితులు తెలుసు. అతను చేసే కార్యాలన్నింటిలోనూ మానవవాద దృక్పథమే అతనికి మార్గ దర్శకత్వం వహిస్తుంది. రాజకీయ, ఆర్థిక రంగాలలోను సామాజిక, సాంస్కృతిక రంగాలలోను మానవవాద వైఖరి అతని చుక్కానీ.

ఒక్కసారి వెనక్కు తిరిగి ఆదిమానవుడి చరిత్రను వూహించుకొంటే, ఒడలు గగుర్పొడుస్తుంది. అప్పటికి అతనికి ఏ ఉత్పత్తీ చేతకాని స్థితి; కేవలం ప్రకృతి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి బ్రతకవలసిన స్థితి; ఎండకు, వానకు, చలికి తాళలేక గుహల్ని ఆశ్రయించిన స్థితి; గుహలను అంతకుముందే ఆక్రమించుకొని వున్న క్రూర మృగాలతో చావు బ్రతుకుల పోరాటం చేయవలసిన స్థితి; ఈనాటి మానవుడికున్న అన్ని అవయవాలూ వుండి కూడా ఆ స్థితికి భిన్నంగా మనలేని స్థితి; ఆ స్థితిని దాటిన తర్వాత గుంపు నాయకుడి అడుగులకు మడుగులొత్తవలసిన స్థితి. తలచుకోడానికే ఆ స్థితి అత్యంత దారుణమైనది. ఆ తర్వాత మత నాయకుల, తండాల నాయకుల దాష్టీకాన్ని అనుభవించినపుడు అతని మానవతా స్థాయి ఏ విధంగా వుండి వుంటుంది? బైబిలు పాత నిబంధన చదివితే, బలమైన తండాలు ఇతర తండాలను విచక్షణా రహితంగా దుర్భర హింసకు గురిచేసి నిర్మూలించినట్లు తేలుతుంది. వృద్ధులు, స్త్రీలు, శిశువులు, పశువులు–ఒకటేమిటి, సకలాన్నీ సంహరించి, వారి నివాసాలను దగ్ధపటలం చేసిన చరిత్ర కండ్లకు కట్టినట్లు కన్పిస్తుంది. మన చరిత్ర అంత స్పష్టంగా లేకపోయినా, వేదాల్లోనూ అలాంటి నికృష్ట జీవనమే కన్పిస్తుంది. పురాణాల్లో దేవతా జాతులు రాక్షస జాతులను నిర్మూలించిన గాథలు చిలవలు పలవలుగా వున్నాయి. ఆ పోట్ల గొడ్ల పోరాటాల్లో జయించిన వారి క్రౌర్యం ఓడిపోయిన వారి విషణ్ణతపై ఎలా తాండవంచేసి వుంటుందో వూహించుకోవచ్చు. ఓడినవారి మానవత ఎలా అల్లాడి వుంటుందో వూహకు అందకపోదు. భారతదేశంలో స్మృతుల క్రూరశాసనాలు మనుషుల్ని ఎంత హీన స్థితికి దిగజార్చాయో, ఇప్పుడు మనం చదువుకోవచ్చు ఆ దారుణహింసాకాండ జరిపిన జాతులు వ్రాసిపెట్టిన దస్తావేజులే ఈనాటి సమాజానికి పవిత్ర మతగ్రంథాలుగా సంక్రమించినాయి. మతాధిపతులు, క్రతువులు, రాజులు, యుద్ధాలు – ఇవీ ఆ గ్రంథాల కథావస్తువులు. అందులో మనిషిని వివేకవంతుణ్ణి చేసేవి ఏమి వుంటాయి? కాని, ఇప్పటిదాక మతాలన్నీ వాటికే భాష్యాలు చెపుతూ, మనిషిని తిరిగి ఆ దశకు తీసుకుపోవాలనే ధోరణిలో ధర్మోపన్యాసాలిప్పిస్తూ, భావదాస్యంలో ముంచి వుంచాయి.

కాని, ఆ మధ్యకాలంలో యూరపులో మానవుడి వివేకం తిరుగుబాటు చేసింది.

మత భావ నియంత్రుత్వాన్ని ఎదుర్కొని, గ్రీకు విజ్ఞానాన్ని దరిజేర్చుకొని మానవ తత్వసారాన్ని పునరుజ్జీవింప జేసింది. మరుగులోపడిన మానవత మేల్కొంచి పునర్వి కాసంలో పడింది. దాని వారసత్వమే నేటి హ్యూమనిస్టు నినాదం–మానవవాదం. (ప్రాచీన గ్రీకు విజ్ఞానం యూరపులో పునర్వికసించింది. కాని నిజమైన ప్రాచీన భారతీయ విజ్ఞానం పునర్వికసించకుండా వైదిక, ఔపనిషదిక, పౌరాణిక, వేదాంత మత మౌఢ్యాలు గాఢమైన చీకటి తెరను అడ్డుకట్టాయి. భారతీయత పేరుతో ఇప్పుడు జ్ఞాన పునర్వికాసానికి **(Renaissance)** బదులు మత పునరుజ్జీవనాన్ని **(Revivalism)** ముందుకు నెట్టే వారు బయలుదేరారు.

యూరపులో పునర్వికాసం పొందిన మానవత మానవుడి అంతర్గత శక్తుల్ని మేల్కొల్పింది. ఆధునిక శాస్త్ర విజ్ఞానానికి బాట వేసింది. సాంకేతిక విజ్ఞానాన్ని సృష్టించింది. ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచింది. హేతువాదం, భౌతికవాదం, మానవ వాదం చిగురించాయి. ప్రకృతిశక్తులపై అనేక విజయాలు లభ్యమయ్యాయి. మతాధిప తుల దౌర్జన్యం నశించింది. రాజరిక నిరంకుశాధికారం కూలిపోయింది. ప్రజలు తమను తాము పాలించుకోడానికి వీలుగా ప్రజాస్వామిక ప్రభుత్వాలు అవతరించినాయి. మత సమాజం నాటి పరిస్థితులను, నేటి పరిస్థితులను ఒక్కచోట చేర్చి తావిడీ వేసి చూస్తే, పాత వ్యవస్థకూ, కొత్త వ్యవస్థకూ మధ్య ఎంత తారతమ్యం వుందో తెలుస్తుంది. అంటే, యూరపియన్ రినైజాన్స్ మనిషిని మానవవాద మార్గంలోకి చేర్చిందన్న మాట!

అయితే ఇందులోనూ కొన్ని అపశ్రుతులున్నాయి. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం సంపదనూ, ఉత్పాదక సామర్థ్యాన్నీ పెంచింది కాని, సమతా సమాజానికి దగ్గర కాలేకపోయింది. సమతా సమాజాన్ని స్థాపించడానికి బయలుదేరిన మార్క్సిస్టు సోషలిజం రాజరిక నియంత్రుత్వాన్ని మించిన నియంత్రుత్వాలకు చోటిచ్చింది. తిరిగి క్రొత్తగా మత రాజ్యాలు వెలసినై; రాజ్యాల మధ్య రాజకీయాధికార పోటీ ప్రబలింది. దారుణమైన మారణాయుధాలు కుప్పలు తెప్పలుగా తయారైనై. ఏ క్షణాన ఏమి జరుగుతుందో నన్న భయానక పరిస్థితులకు విశ్రాంతి లేకుండా పోయింది. ఈ శతాబ్దంలోనే రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత ప్రచ్ఛన్న యుద్ధాలు, చిన్న చిన్న యుద్ధాలు జరగడం ఆగలేదు. వాటికి తోడు దేశ దేశాల్లో జాతులపేర, మతాలపేర, ప్రాంతాలపేర, రాజకీయాల పేర బయలుదేరిన తీవ్రవాద ఉద్యమాలు అదుపుతప్పిన హింసకు పాల్పడుతున్నాయి. ఆధునిక సమాజంలో బయలుదేరిన ఈ సామాజిక రుగ్మతలకు నివారణ మార్గాలను వెదకాలి.

ఇటీవల అగ్రరాజ్యాలైన అమెరికా రష్యాల మధ్య నిరాయుధీకరణ ఒప్పందాలు సఫలం కావడం కీడులో మేలుగా పరిగణించవచ్చు. రష్యాతో సహా యూరోకమ్యూ నిస్టు దేశాలన్నీ నియంత్రుత్వాలకు వీడ్కోలు చెప్పి ప్రజాస్వామ్య పథంలోకి అడుగు పెట్టాయి. ఫలితంగా మానవవాద ఆశలు ఫలప్రదమయ్యే రోజులు దగ్గరపడ్డాయని అర్థమవుతున్నది.

ఎన్ని యిబ్బందులున్నా, నేటి పరిస్థితి పూర్వమంత భయంకరం గానూ, అనిశ్చితంగానూ లేదు. కాని, కొందరు పునరుజ్జీవ వాదులు, ఫండమెంటలిస్టులు పూర్వస్థితిని పునరుద్ధరించాలని చూస్తున్నారు. మానవతావాదం పేరుతో మత పునరుజ్జీవనవాద నినాదాలు యిస్తున్నారు. ఏ నాడో వందల యేండ్లనాడు పునర్వికసింప జేయవలసి వున్న మన దార్శనిక వారసత్వాన్ని మరిచారు. దాన్ని సైతం పునరుద్ధరించవలసిన అవసరంలేని ఈ యుగంలో జాతీయ వారసత్వం పేరుతో వైదిక, వేదాంత, పౌరాణిక కళ్మలాన్ని పునరుద్ధరించే ప్రయత్నం క్షంతవ్యం కాదు. దానికి వారు ఆధ్యాత్మికమని పేరు పెట్టి, మనిషిని గురించిన మార్మిక భావాలను ప్రచారం చేస్తున్నారు. మనిషిలో మార్మికత ఏమీ లేదు. మనిషి గురించి ఉపనిషదాదుల్లో వెదకుకోవలసింది ఏమీలేదు. అందులో వెదకితే కన్పించేది వారికి కూడా అర్థం కాని శవరూపంలోని బ్రహ్మం.

మనిషిని స్పష్టంగా అర్థం చేసుకోడానికి కావలసినంత సమాచారాన్ని ఆధునిక విజ్ఞానం అందించింది. ఆ మార్గంలో దాని కృషి అవిశ్రాంతమైనది. అందువల్ల, మానవుణ్ణి ఏ మతాలకూ చెందని వాడుగా, కేవలం మానవుడుగా, ఈ లోకానికే సంబంధించిన వాడుగా, మరో లోకంలో కాక ఈ లోకంలోనే సుఖశాంతులు పొందగల్గిన వాడుగా పరిగణించే మానవవాదం ఆధునిక హేతువాదానికి పరాకాష్ఠ. అది అనారతం ఆధునిక విజ్ఞానాన్ని కనిపెట్టుకొని వుంటుంది. నిత్య నూతనంగా వికసించే మానవవాదానికి పారమార్థికతలూ, పరమ సిద్ధాంతాలూ వుండవు.

సహేతుకంగా ఆలోచించే శక్తీ విషయాలకూ – సంఘటనలకూ ప్రతిస్పందించే శక్తీ, మానవుడుగా ప్రవర్తించగల శక్తీ మానవుడుగా ప్రతి ఒక్కడికీ వుంది. శక్తి వున్నది కాని, అవకాశమే లేదు. పసితనం నుంచీ, అతని మీద భావనియంతృత్వం పనిచేస్తుంది. అతను స్వతంత్రించి ఆలోచించే దానికి అవకాశం ఇవ్వకుండా రెడీమేడ్ సిద్ధాంతాలూ, వాటిని నూరిపోసే పరిసరాలూ మనిషి చుట్టూ ముసురుకొని వుంటాయి. అతను ఏమి నేర్చుకో తగునో, ఏమి నేర్చుకో కూడదో, ఆ పాఠాలు అతను ఈ ప్రపంచంలోకి రాకముందే అతని కోసం ఎదురుచూస్తుంటాయి. అతను ఏ మత సమాజంలోనో పుట్టడంవల్ల, నేరుగా ఆ మత వూబిలో దిగబడిపోతాడు. తన సామాజిక వారసత్వాన్ని తిరస్కరించగల్గడానికి, వివేక మానవ సంస్కారం అలవరచుకోడానికి అతను ఎంతో కష్టపడవలసి వస్తుంది. సంప్రదాయ సిద్ధంగా వచ్చిన బోధలను, ఆచారాలను ప్రశ్నించి స్వతంత్ర మానవమార్గంలో పడడానికి అతను జీవితంతోనే యుద్ధం చేయవలసి వస్తుంది. జీవితమంతా ఎదురీత అవుతుంది. అందువల్ల, దానికి జంకే వారు వీలయితే సంస్కరణ మార్గంలో పడతారు తప్ప–అదిన్నీ ధైర్యం చేయగల్గితే–మౌలికంగా పాత వూబినుంచీ బయటపడరు.

పాత కాలాలలోనూ మానవతా సూత్రాలు చెప్పిన వారు లేకపోలేదు. దానికి విరుగుడు కూడా వారు ఆ ప్రక్కనే చెప్పారు. ఇందుకు ప్రతి మతమూ సాక్ష్యమే.

మన గ్రంథాలు వెదకితే, వారి మానవత వెనుక దాగివున్న ద్వేషం, క్రౌర్యం, దాక్షిణ్యరాహిత్యం బయటపడతాయి.

ప్రజా రాజకీయంతో బయలుదేరిన ఆధునిక మతాలు (రాజకీయ సిద్ధాంతాలు) అంత ప్రమాదకరం కాకపోయినా, వాటిల్లోనూ మానవవాద సారం కొరవడింది. వాటికి దేవుళ్లు ఆకాశంలో కాదు. నేల మీద వున్నారు. వాటి సిద్ధాంతాలు ఇంకా పూర్తిగా వ్యవస్థీకరణ పొందలేదు. వ్యవధి తక్కువ కావడం, అవి ఈ లోకానికి సంబంధించినవి కావడం అందుకు కారణాలై వుండవచ్చు.

ప్రజలను స్వాముల్ని చేయడానికి బయలుదేరిన ప్రజాస్వామ్యం, ప్రతినిధులను స్వాముల్ని చేయడంతో ఆగిపోయింది. ఒకరి చర్యలకు మరొకరు బాధ్యులవుతున్న స్థితి ఏర్పడింది. ఎవరి చర్యలకు వారు బాధ్యులు కావలసిన మానవస్వామ్యం దూరదూరంగానే వుండిపోయింది. బహుళ ప్రజానీకం అవిద్యతో, ఆలోచనా రాహిత్యంలో వున్నందువల్ల వాచాలురు జనాన్ని ఆకట్టుకొని ఏలికలై పోతున్నారు. ప్రజలలో వివేకాన్ని, వివేచనను పెంచగలిగే విద్యను అందించగల్గితే, ఈ స్థితి మారుతుంది. ఎంతకాలం పట్టినా, తమ సమస్యలను తామే పరిష్కరించుకోగల్గిన స్థాయికి ప్రజలు పెరగగలిగిన విధంగా వారిలో చైతన్యం పెంపొందాలి. ప్రజల సమస్యలను తాము తీరుస్తామన్న మిషతో ప్రజల కొరకు తాము విప్లవం చేస్తున్నామనే భ్రమనుండి రాజకీయ వర్గాల వారు తేరుకోవాలి. తమ కొరకు తాము పాటుపడే స్థాయికి ప్రజలు పెరగనంతకాలం రాజకీయాధికార కేంద్రీకరణను ఆపడం కష్టం. రాజకీయ అధికార కేంద్రీకరణకూ, రాజరికానికీ మౌలికంగా భేదం లేదు.

ఆర్థిక సౌకర్యాలు కల్గించడమనేది నేటి రాజకీయాల్లో ప్రధానమైన నినాదం. అది ప్రజలనుండి వాస్తవాలను మభ్యపెట్టి, ప్రలోభపెడుతున్నదే తప్ప, వారిని చైతన్యవంతుల్ని చేయడం లేదు. నేడున్న సమస్యల్లో ''సంపదలో లేమి'' (Poverty in plenty) కి సంపద కేంద్రీకరణ కారణం. లాంఛనప్రాయమైన ప్రజాస్వామ్యాల్లో సంపద కొద్దిమంది వ్యక్తుల్లోనూ, సోషలిస్టు నియంతృత్వాల్లో సంపద–పంపిణీ రాజ్యంలోనూ కేంద్రీకృతమై వుంది. రాజకీయాధికారమూ, సంపద ఉత్పాదన–పంపిణీ విధానమూ మానవస్వామాన్ని అనుసరించాలి. సామాజిక జీవనం కేవలం రాజకీయార్థిక విషయాలకు పరిమితమనే మనస్తత్వానికి దూరం కావాలి. ఒకడు పాలించే వాడు, మరొకడు పాలించబడే వాడు – ఒకడు ఇచ్చేవాడు, మరొకడు పుచ్చుకునే వాడు వుండేది అస్వతంత్ర సమాజం. ఆర్థికం మీద కూడా రాజకీయ పెత్తనం చేస్తూ వుండడంవల్ల, మానవ జీవితంలో రాజకీయానికి అసాధారణ ప్రాధాన్యం లభిస్తున్నది. రాజకీయమూ, దాన్ని అంటిపెట్టుకొని ఆర్థికమూ, ఎంత ప్రధానమైనా, అవి మాత్రమే జీవిత సర్వస్వం కావు. రాజకీయార్థిక వ్యవస్థల్ని మానవుడు తన వ్యావహారిక ప్రయోజనాల కోసం సృజించుకున్నాడు. అంతకంటే అతని వస్తుత్వసారాన్ని ఎక్కువగా ప్రతిబింబిస్తున్న సృజనాత్మక శక్తులతనిలో చాల వున్నాయి. వాటి ఫలితమే ఆధునిక విజ్ఞానశాస్త్రం, తత్వశాస్త్రం, సామాజిక విజ్ఞానం, కళలు వగైరా. ఈ రంగాలన్నీ చివరకు రాజకీయా

నికి ఊడిగం చేయవలసిన స్థితిగా లోకంతీరు మారింది. ఈ తీరు మారాలి.

నిజానికి, రాజకీయ ఆర్థిక సంబంధాలు తాత్విక అవగాహన మీది బాహ్య నిర్మాణాలు. ఈ దేశం పాశ్చాత్య ప్రజాస్వామాన్ని అరువు తెచ్చుకోగలిగింది కాని, విలువలపట్ల వారికున్న అవగాహనను అలవరచుకోలేక పోయింది. మత వారసత్వానికి భిన్నమైన సెక్యులర్ ధోరణిని ప్రజల్లో వ్యాప్తి చేయలేకపోయింది.

పైగా, మత నాయకులకంటె మిన్నగా రాజకీయ నాయకులు ఆధ్యాత్మికత గురించీ, వైదిక విజ్ఞాన పునరుజ్జీవనం గురించీ అర్థం లేని ప్రసంగాలు చేస్తున్నారు. అంటే, వారి తాత్విక పునాదికి సంబంధంలేని, విరుద్ధమైన రాజకీయ వ్యవస్థను వారు ఏలడంవల్ల, వారిలో ద్వంద్వ ప్రవృత్తి ప్రదర్శితమవుతున్నది.

మానవుడి ఐచ్ఛిక ప్రవర్తన అతని భావాలను అవశ్యంగా అనుసరిస్తుంది. మత విశ్వాసాలున్న వారి వర్తన మతం నిర్దేశించిన న్యాయాన్యాయ దృక్పథాన్నే అనుసరిస్తుంది. పైకి ఎన్ని నీతులు చెప్పినా, ప్రతి మతమూ అన్యమత ద్వేషం నుంచి తప్పించుకోలేదు. ప్రతి మతమూ పరమతస్థుల్ని పాషండులుగా జమకడుతుంది. వేదాల్లో ఆర్యులు దస్యుల్ని, బైబిలులో సర్వజనులు అన్యజనుల్ని, ఖురాన్‌లో ముస్లింలు కాఫిర్లనూ హింసించిన గాథలు, హింసించుమని చెప్పిన బోధలు కోకొల్లలు. దాని ఛాయలు ఈనాటి రాజకీయ పార్టీలకు, సిద్ధాంతాలకు సైతం ప్రాకక తప్పలేదు. అందువల్ల సర్వమానవాళిని సమతా దృక్పథంతో చూడగల తాత్విక ధోరణి అలవడకపోతే, ఆ తాత్విక ధోరణి ప్రకృతిని గురించిన సమ్యక్ జ్ఞానంపై ఆధారపడకపోతే, ఆ జ్ఞానం ఆధునిక విజ్ఞానశాస్త్ర పద్ధతులపై ఆర్జించింది కాకపోతే, సామాజిక నడవడికలో మానవుడు సమతాభావాన్ని, నైతిక దృక్పథాన్ని అవలంబించ జాలడు. అందువల్లనే మనం మానవవాదం కావాలంటున్నాం.

మానవవాదాన్ని కావాలంటున్నామంటే అన్ని తరహాల ఆధ్యాత్మిక భావవాదాన్ని వద్దని అంటున్నామనే అర్థం. పరతత్వ వాసన వచ్చే ఏ అంశాన్ని ఆమోదించినా, మానవుణ్ణి ద్వితీయ స్థానానికి చేరుస్తున్నామనే అర్థం. మానవవాదం మానవుడి సర్వం సహాధికారాన్ని ప్రధాన విషయంగా పరిగణిస్తుంది. అతని భవితవ్యాన్ని అతనే నిర్ణయించు కోగలడనీ, నిర్మించుకోగలడనీ భావిస్తుంది. మానవుడికి మానవుడే కొలమానం కావాలనీ, ఏ విషయాన్ని నిర్ణయించుకోడానికైనా మానవుడే కొలతబద్ద కావాలనీ ఆశిస్తుంది.

ఈ మనిషి మనిషే కాని, ఆర్థిక నియతివాదులు చెపుతున్నట్లు పశువూ కాదు, మార్మిక మతవాదులు చెపుతున్నట్లు దైవాంశమూ కాదు. ఈ ప్రకృతి పరిణామ ఫలితంగానే అతను అవతరించాడు; రక్తమాంసాలతో వున్న ఆ మనిషే మనిషి. మనిషి అనన్యతను అతని విశిష్ట లక్షణాలలో చూడాలి. ఆ లక్షణాలను మానవుడి విశిష్ట నిర్మాణంలో చూడాలి. ఆ విధంగా వాస్తవికతను చూడగలిగేదే మానవవాదం. ★

# వాచాలత్వం

Sometimes I jokingly say that had there been no Muslims in India, there are some elements who would have invented them just to oppose them. Mr Atal Behari Vajpayee.

★

The present crisis has been created by self-seeking politicians, hungry as locusts for power and office, who put the good of the country nowhere on their list of priorities. - Mr. N.A. Palkhivala.

★

America is not the example you'd pick of a country that has supported democracy. It has supported all sorts of regimes, including Saddam Hussein when he fought Iran. There's no moral credibility in the U.S. position. - Mr Tony Benn.

★

If he (Mr Saddam Hussein) wins, he will emerge a hero, if he loses he will emerge a martyr. - Mr K. Natwar Singh.

★

Politics is for dividing people, art is for sharing. How many politicians do you know who can unite people? - Roland Joffe.

The vote "devta" has become the real god and all other gods are worshipped only in name. - Mr Dharma Vira.

★

We did not work for toppling this Government. - Mr Rajiv Gandhi.

★

Oil that smells Blood.

★

The English Press (in India) is a prisoner of Nehruvian concepts. - Mr L.K. Advani.

★

Even now, when we're driving down Whitehall towards Westminister, which is not very far away, all of a sudden my mind still thinks, we'll, turn into Downing Street, and then I realize we're not going to. - Mrs Thatcher.

★

All money is tainted. If you talk about getting money, you should know that you are not getting it from Nanak, Tulsidas and Kabir. Chandra Shekhar.

★

The Congress leader found Chandra Shekhar too successful. - The Financial Times, London.

★

Would I mourn if Saddam Hussein did not remain as head of his country? There will be no sorrow if he's not there. - President Bush

★

Rajiv Gandhi is a VIP-Very Ignorant Person. - Mr Devi Lal.

★

The mere existence of a political party or several political parties in a political system is no proof that the system is democratic. - Mr Robert Mugabe.

MISIMI/ మిసిమి RNI Regd No.45042/90 Telugu Monthly Hyderabad-500 020

Postal Regd. No.H/SD/191



ప్రఖ్యాత నర్తకీమణి రుక్మిణీదేవి అరండేల్